కర్నూలు | నంద్యాల
వార్త
27 అక్టోబర్ 2025 సోమవారం పేజీలు 4

# కార్తికమాసం రద్దితో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు26, ప్రబాతవార్త**

అష్టదశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి. కార్తికమాసం కావడంతో భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్దసంఖ్యాలో శ్రీశైలం తరలి వచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపో యాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ



తదుపరి శ్రీస్వామిఅమ్మువార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఆలయ గంగధర మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యాలో కార్తిక దీపాలను వెలిగిస్తున్నారు. ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచి ఉంటున్నారు. ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహాణాధికారి యం.శ్రీని వాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసు కుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.



# గ్రామాల్లో.. కేజీల.. పత్తి ఫీవర్..!

- : కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు వలస బాట ..
- : ఖాళీ అవుతున్న గ్రామాలు !



**పెద్దకడబూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త :**

గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు కేజీలు పత్తి ఫీవర్ పట్టుకుంది పత్తి తీయడానికి కేజీ కి 15 రూపాయల వరకు ఇస్తుండడం తో కూలీలు ఉదయం 7 గంటలకే పత్తి తీయడానికి పరుగులు తీస్తున్నారు దీంతో వ్యవసాయ కూలీలు ఎవరు గ్రామాల్లో కనపడటం లేదు తెలంగాణ కర్ణాటకు చెందిన మరి కొంతమంది బడా రైతులు తమ ప్రాంతాలకు పత్తి తీయడానికి వస్తే కేజీ కి 20 రూపాయల వరకు ఇస్తామని చెప్పడంతో వ్యవసాయ కూలీలు కుటుంబ సభ్యులతో కలిసి గత వారం రోజులుగా ప్రత్యేక టెంపుల్లో తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలకు వలస బాట పట్టారు దీంతో గ్రామాలు బోసిపోతున్నాయి వ్యవసాయ కూలీలు తమ చిన్నపిల్లలను కూడా పత్తి సుగ్గి కి తీసుకుపోవడంతో ఇంటిదగ్గర ముసలి వాళ్ళని మాత్రమే వదిలి వెళ్తున్నారు వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసల పోతుండడంతో గ్రామాల్లో స్థానికంగా ఉండే రైతులకు వ్యవసాయ పనులకు కూలీలు దొరకడం లేదని పలువురు వాపోతున్నారు వలసలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు

# కళ్లు..తెరిచారు..!

- పగ్గాల్లేని ట్రావెల్స్ బస్సులు
- పరిమితికి మించిన వేగంతో ప్రయాణం
- కర్నూలు ఘటనతో కళ్లు తెరిచిన.. అధికారులు
- స్టేట్, జాతీయ రహదారులపై.. హడావుడి..
- కర్నూలు ఘోరం తర్వాతే గుర్తుకు వచ్చిన విధులు
- బస్సులు కాలి, డజన్ల కొద్దీ ప్రాణాలు పోతేనే తనిఖీలు



**కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదం అందరిలోను ఆందోళన రేకెత్తించింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు సమీపంలో బైక్ ను ఢీకొట్టి మంటల్లో దహనమైంది. ఈ ప్రమాదంలో 19 మంది సజీవ దహనమయ్యారు. మరో 21 మంది గాయాలతో బయటపడ్డారు. బాధితుల్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, వారి కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉన్నారు. ఈ ఘటన రాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతి కలిగించింది. ఈ తాజా దుర్ఘటన రాష్ట్రంలో ప్రైవేట్ బస్సుల సేఫ్టీ లోపాలను మరోసారి బట్టబయలు చేసింది. తప్పెవరిది.. లోపం ఎక్కడ.. అన్న ప్రశ్నలు అందరినీ తొలిచేస్తున్నాయి.**

**కర్నూలు అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి :**

బస్ ప్రమాదాల్లో ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవంగా దహనం అవడం పదే పదే జరుగుతున్నా అరికట్టలేని వైఫల్యం ఎవరిది అని ప్రశ్నించుకుంటే... అందరూ బాధ్యులుగానే కనబడతారు. సురక్షిత ప్రయాణ మార్గాలు అనేకం ఉన్నా ప్రైవేట్ ఆపరేటర్లను ఆశ్రయించడమే తొలి కారణం అన్న వాదన వినిపిస్తోంది. పూర్తి వ్యాపార దృక్పథంతో ప్రయాణికుల భద్రతను గాలికొదిలే ప్రైవేట్ ఆపరేటర్ల కక్కుర్తి, డ్రైవింగ్ లైసెన్సుల మంజూరు, ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇచ్చే క్రమంలో ట్రాన్స్పోర్ట్ అధికారుల తాయిలాల బాగోతం వంటివి ఇంకా ముఖ్యమైన కారణాలనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.

రోడ్డు రవాణాలో ప్రైవేట్ ట్రావెల్స్ రారాజులుగా వర్ధిల్లుతున్నాయి. సౌకర్యవంతమైన వాల్వో ఏసీ, స్లీపర్ బస్సు సౌకర్యంతోపాటు తక్కువ సమయంలో గమ్యం చేరుస్తామని ప్రయాణికులను ఆకటుకుంటున్నారు. డ్రైవర్లు కొందరు.. నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే ట్రావెల్స్ యజమానులలా భాపేక్ష ప్రయాణికుల ప్రాణం మీదికి తెస్తోంది. కేంద్ర పాలిత ప్రాంతాల్లో తక్కువ టాక్స్ ల నేపథ్యంలో వాహనాలు అక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకుని తర్వాత రాష్ట్రానికి బదిలీ చేసుకుంటున్నారు. వాహన కండిషన్, ఇతర నిబం ధనల విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారు.

**శిక్షణ లేదు.. విశ్రాంతి ఉండదు..!**

దేశంలో ఒక నగరం నుంచి మరో నగరానికి ప్రైవేటు బస్సులు నడిపే డ్రైవర్లకు సరైన శిక్షణ లేదు. విశ్రాంతి లేకుండా గంటల తరబడి బస్సు నడపడం తో ప్రమాదాలు చోటు చేసుకుంటు నట్లు అధికారుల అధ్యయనంలో వెల్లడైంది. రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల ప్రమాదాల సంఘటనలు అనేకం ఉన్నా దగ్ధమైన సంఘటలు జరిగినప్పుడల్లా అధికార యంత్రాం గం అప్రమత్తమై ఒక వైపు ప్రజలను మరో వైపు ట్రావెల్స్ వారిని, డ్రైవర్లను జాగృతం చేస్తున్నారు.

**ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం..!**

• వివరాలు 2లో

# బైకర్.. మద్యం సేవించాడు..!

- : ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్టులో స్పష్టం చేసిన వైద్యులు
- : వీడియోలతో తేల్చి చెప్పిన పోలీసులు
- : బైకర్ ఫ్రెండ్ ఎర్రి స్వామి విచారణలో ఆసక్తికర విషయాలు
- : శివశంకర్‌పై ఎర్రి స్వామి ఫిర్యాదు

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

కావేరి బస్సు దగ్ధం కేసులో బైకర్ శివశంకర్ మద్యం సేవించినట్లు శవ పరీక్షల్లో స్పష్టమైనట్లు జిల్లా ఎస్పీ కాంత్ పాటిల్ తెలిపారు. అదే క్రమంలో శివశంకర్, ఎర్రి స్వామి మద్యం షాపులో మద్యం కొనుగోలు చేసిన వీడియోలను కూడా విడుదల చేశారు. బైకర్ శివశంకర్ ప్రమాదానికి ముందు రోజు మద్యం కొనుగోలు చేస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. సీసీ కెమెరా ఫుటేజ్ ప్రకారం.. గురువారం సాయంత్రం 7 గంటలకు ఒకసారి, మళ్లీ రాత్రి 8.25 గంటలకు శివశంకర్ పెద్దటేకూరు గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ వైన్స్ వద్ద మద్యం కొనుగోలు చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సీసీటీవీ ఫుటేజ్ ఇప్పుడు కావేరి బస్సు ప్రమాదం దర్యాప్తునకు మరో ఆధారంగా మారింది. అదే క్రమంలో వైద్యులు నిర్వహించిన శవ పరీక్షల్లో సైతం అతను మద్యం సేవించినట్లు స్పష్టమైంది. ఈ క్రమంలో ఎర్రి స్వామిని విచారించిన పోలీసులు శివశంకర్ పై ఫిర్యాదు తీసుకున్నారు. తీవ్ర మద్యం మత్తులో బైక్ నడిపి రోడ్డు డివైడర్ ను ఢీ కొట్టాడని ఎర్రి స్వామి ఫిర్యాదులో వివరించాడు. ఆ మేరకు పోలీసులు విచారిస్తున్నారు




# పురపాలక సంఘంలో నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి..

# మోక్షం ఎప్పుడు..!?

- : నిరాశగా మిగిలిన పురపాలక సంఘం కాంప్లెక్స్ నిర్మాణ పనులు
- : ఎన్నికలు ముగిశాక నూతన నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు
- : చిరు వ్యాపారుల నుంచి డిపాజిట్ల పేరుతో లక్షల్లో వసూలు..!?
- : పురపాలక సంఘంలో కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా
- : అక్రమ వసూలకు పాల్పడింది ఎవరు..?

**ప్రభుత్వ పురపాలక సంఘంలో చిరు వ్యాపారులుగా జీవితాలు కొనసాగిస్తున్న వ్యాపారుల నుంచి లక్షలో నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతామని డిపాజిటర్ల నుంచి అక్రమ వసూలకు పాల్పడింది ఎవరు..? ఆ డబ్బులు ఎక్కడా ఉన్నాయి పురపాలక సంఘం నిబందనలకు విరుద్ధంగా అక్రమ వసూలు చేశారా లేక మేము ఏమి చేసిన మమ్మల్నను ప్రశ్నించే వారు ఎవరు ఉన్నారు అనే దీమతో కాంప్లెక్స్ నిర్మాణం పేరుతో లక్షలు వసూలు చేసుకోని ఎవరి ఖాతాలో జమ చేశారు. అనే విషయాలు తెలియాల్సి ఉంది**

**ఆత్మకూరు, అక్టోబర్26, ప్రభాతవార్త:**

. పురపాలక సంఘంలో అసలు ఏమి జరుగుతుందనే అనే విషయం నేటికి అర్థం కావడం లేదు. 6నెలలు దాటిన లక్షల రూపాయాలు ఏమైయ్యాయి. చిరు వ్యాపారులకు అధికార యంత్రాంగానికి తెలియకుండానే నూతన కాంప్లెక్సు నిర్మాణం పనులు ఎలా చేపడుతారు అనే విషయాల గురించి మనం తెలుసుకుందాం. ఆత్మకూరు పురపాలక సంఘంలో గత 6నెలల క్రితం మున్సిపల్ ప్రభుత్వాలు ఖాళీ స్థలంలో నూతనంగా కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతామని ఒకొక్కరి దగ్గర డిపాజిట్ పేరులతో లక్షలో అక్రమ వసూలు చేసిన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. పట్టణాని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయాలు నిధులు ఖర్చు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే పురపాలక సంఘం అభివృద్ధికి నూతన కాంప్లెక్స్ నిర్మాణ పనులు



చేపట్టేందుకు రహాస్యంగా అక్రమ వసూలు ఎందుకు చేశారు. అనే విషయం అంతు చిక్కడం లేదు. చిరు వ్యాపారులు ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్లపై వ్యాపారం కొనసాగించుకోని తమ జీవినం కొనసాగిస్తున్న వ్యాపారులకు నూతన కాంప్లెక్స్ పేరుతో ఉన్న షాఫ్‌లను తొలగించి ఖాళీస్థలం వ్యాపారులకు చూపించి మున్సిపాలిటిలో నూతన కాంప్లెక్స్ పేరుతో డిపాజిటర్ల నుంచి లక్షలో వసూలు చేసిన్నట్లు తెలుస్తుంది. ఈ డబ్బులు ఎవరి ఖాతాలో జమ అయ్యాయి అనే విషయం తెలియడం లేదు. డిసెంబర్ నెలలో ముందస్తుగానే..

• వివరాలు 2లో

# బస్సు ప్రమాద మృత దేహాల.. అప్పగింత

: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు



**కర్నూలు, హాస్పిటల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త :**

డిఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అయిన అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మృతదేహాలు అందచేసి వారి స్వగృహాలకు అంబులెన్స్ లో పంపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.. చిన్నటేకూరులో ఇటీవలి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి డిఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అయిన అనంతరం సంబంధిత బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందచేసి వారి స్వగృహాలకు కలెక్టర్, ఎస్పీ అంబులెన్స్ లో పంపించారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొన్న వి కావేరి ట్రావెల్స్ బస్ ఆక్సిడెంట్ జరిగిందని, ప్రమాదంలో 19 మంది మరణించారన్నారు. మరణించిన వారి ఫోరెన్సిక్ శాంపిల్స్ తీసుకొని వారి బంధువుల డి ఎన్ ఏ శాంపిల్స్ సేకరించి ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ విజయవాడ కు పంపించి, శాంపిల్ అన్ని మ్యాచ్ అయి ఈరోజు రావడం జరిగిందన్నారు.. అందువల్ల సంబంధిత మృతదేహాలను వారి వారి బాధిత కుటుంబాలకు అందచేయడం జరిగిందన్నారు.. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 10 మృతదేహాలను 7 కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు.. అదే విధంగా ఇంకా 7 మృతదేహాలను కూడా వారి వారి కుటుంబ సభ్యులు ఈరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 8 గంటల సమయంలో వారు కూడా వస్తామని చెప్పారని, వారు కూడా రాగానే మృతదేహాలను అందజేయడం జరుగుతుందన్నారు.. రేపు మిగిలిన వారి కుటుంబ సభ్యులు వస్తున్నారని, వారికి కూడా మృతదేహాలను హ్యాండోవర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. చనిపోయిన వారిలో గుర్తించని మృతదేహం ఒకటి ఉండగా, అందుకు సంబంధించి కూడా పోలీస్ శాఖ సహాయంతో త్రిమూర్తులు అనే వ్యక్తిగా ట్రేస్ చేయడం జరిగిందన్నారు.. వారి కుటుంబ సభ్యుల డి ఎన్ ఏ కూడా ఈరోజు ఉదయం కలెక్ట్ చేసుకోవడం జరిగిందని, రేపు ఉదయాని కి డి ఎన్ ఏ ఫలితం రాగానే,ఆ మృతదేహాన్ని కూడా వారి బంధువులకు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... బీహార్ రాష్ట్రానికి చెందిన 48 సంవత్సరాల వయస్సు గల అమృత్ కుమార్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులు ఇక్కడే దహన సంస్కారాలు చేశారని, అందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.. బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా కు సంబంధించి సంబంధిత బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకొని నివేదికను కూడా ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.



# ఫర్టిలైజర్ షాపులలో..

# నకిలీల..మాయజాలం..!

- నఫర్టిలైజర్ షాపులలో నకిలీ మందులు ఆగవా..
- తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు
- కంప్యూటర్ బిల్లులు లేవు..చిత్తు కాగితాలపై బిల్లులు
- నకిలీ మందులతో నష్టపోతున్న రైతులు




**పంటలను పండించి ప్రజలకు అన్నం పెట్టే అన్నదాతలకు మాత్రం వ్యవసాయం సాగులో కష్టాలు తప్పడం లేదు. దుక్కి దున్నడం నుండి విత్తనం నాటి పంటలు చేతికొచ్చే వరకు కష్టపడే రైతన్నకు నకిలీ ఎరువులు, విత్తనాలు శాపంగా మారుతున్నాయి. ఫర్టిలైజర్ షాప్‌లలో నకిలీ ఎరువులను విత్తనాలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారు. నకిలీ మందులు, విత్తనాలు రైతుల జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నాయి. ప్యాపిలి మండలంలోని ఫర్టిలైజర్ యాత్రలో రాజ్యమేలుతున్న నకిలీ ఎరువులు విత్తనాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

**ప్యాపిలి అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేయడం వ్యవసాయ అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. షాపుల నిర్వాహకులు ఇచ్చే మామూళ్ల మత్తులో వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఎరువులను విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు షాపుల నిర్వాహకులు కంప్యూటర్ బిల్లులు ఇవ్వకుండా చిత్తు కాగితాలపై బిల్లులు వేసి వేస్తున్నారని చెప్తున్నారు. నకిలీ ఎరువులు, విత్తనాల వల్ల నష్టపోయిన సందర్భంగా ప్రశ్నించే అవకాశం లేకుండ షాపుల నిర్వాహకులు చేస్తున్నారు. కొన్ని మందులకు బిల్లులు ఉండవని, మండల వ్యవసాధికారి ఫర్టిలైజర్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అధికారి చేతివాటం వల్లఫర్టిలైజర్ దుకాణాల యజమానులు యదేచ్ఛగా రైతులకు నకిలీ ఎరువులను మందులను దర్జాగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు చేసి ఒక దుకాణంలో కూడా బిల్లులు లేని మందులను గుర్తించక పోవడం శోచనీయం. అదేవిధంగా కంప్యూటర్ బిల్లు ఇవ్వకుండ తెల్ల కాగితాలపై బిల్లులు ఉన్నప్పటికీ వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. ఎరువులను మందులను అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ పట్టించుకునే అధికారులే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి మందులు కొని పంటపై వాడితే ప్రయోజనం కనిపించడం లేదని, పంటలు పండాలంటే 30 సార్లు మందులు కొట్టాల్సిందేనని చెప్తున్నారు. ఫర్టిలైజర్ షాపులలో నకిలీ మందులు, ఎరువులను ఏ విధంగా తెలుసుకోవాలని ప్రశ్నిస్తున్నారు.

జిల్లా వ్యవసాయ అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలో ఫర్టిలైజర్ షాపులను మూసివేసి నిర్వాహకులు ఉదాయిస్తున్నారు. జిల్లా అధికారుల రాక సమాచారం ఫర్టిలైజర్స్ షాపుల నిర్వాహకులు ఎవరు అందిస్తున్నారని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారుల తనిఖీలలో నకిలీ మందులను కాలం చెల్లిన మందులను గుర్తించి వాటిని సీజ్ చేస్తారు. మండల వ్యవసాయ అధికారి ఇంతవరకు ఒక్క షాపులో కూడా నకిలీ మందులను సీజ్ చేసిన దాఖలాలు లేవని రైతులు తెలిపారు ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ శాఖలో తనిఖీలు నిర్వహించి నకిలీ ఎరువులను, మందులను నివారించి రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరారు..

# తుఫాన్ ముగిసే వరకు.. అప్రమత్తంగా ఉండండి





**నంద్యాల, అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి :**

బంగాళాఖాతములో ఏర్పడిన తుపాన్ మూడు రోజుల పాటు అల్లకల్లోలకు సృష్టించనుందని అది తీరము దాటే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్డు భవనాలు.పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి కోరారు. అదివారము అయన ప్రబాతవార్త ప్రతినిధితో పోన్‌లో మాట్లాడుతూ మెంతా తుపాన్ అగ్నేయయ బంగాళాఖాతములో తీవ్ర వాయుగుండగా మారిందన్నారు. గంటకు 90నుండి 100కిమీ వరకు ఈదురు గాలులు వీస్థాయని చెప్పారు. ఈ మూడు రోజులు ఎవరు బయట తిరగరాదాని చెప్పారు. గడిచిన 6గంటల్లో గంటలకు 5కిఒమీ వేగముతో కదిలిందని చెప్పారు. మరోఎ 12 గంట్లో నైరుతి పశ్చిమ మద్య బంగాళాఖాతములో తుపాన్గగ బలపడుతుందని చెప్పారు. మంగళవారము ఉదయానికి తీవ్ర తుపాన్గగ మావే అవశాము ఉందన్నారు. ప్రస్తుతనాకి చౌఐన్నైకి 770కిమీ విశాఖపట్నానికి 870కిమీ కాకానాడకి 810కిమీ దూరములో కేంద్రీకృతము అయిందన్నారు. రేపు కాకానాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి కీస్నా, బాపట్ల ప్రకాశం నెల్లూరు జిల్లాలో అత్యంత బారీ వర్షాలు కురుస్తాయని అయన చెప్పారు. దాని ప్రబావముతో నంద్యాల జిల్లాకు కూడా బారీ వర్షపుసూచనలు ఉన్నాయని చెప్పారు. శ్రీకాకులంపార్వతీపురము మన్యం విజయనగరము విశాఖపట్నమొ అలూర్లరి అపకాపల్లి తూర్పుగోదావరి లో బారీ వర్షాలు కురుస్తాయని అందుకు అక్కడి ప్రజలు చాలా సురక్షితముగా ఉండాలని కోరారు. అలాగే ఏలూరు ఎన్టిఅర్‌గుంటూరు పల్నాడు నంద్యాల కడప, అన్నమయ్య చిత్తూరు తిరుపతి .జిల్లాలో అతి బారీ వర్షాలు పడతాయని చెప్పారు. ఈ జిల్లాలోబలైన ఈదురు గాలు వీస్తాయని ప్రజలు ఎవరు అత్యవసరము అయితే తప్ప బయటకు రావద్దని అయన హెచ్చరించారు.అలాగే అన్ని సరన్వోన్నతాదికారులు కూడా ఎప్పటికపుడు సమాచారముతో కంట్రోల్ రూమ్‌లో ఉన్న సిబ్బందిని అన్రమత్తం చేయాలని అదేశాలు జారీ చేశారు.

# పొట్ట కూటి కోసం..సుదూర ప్రాంతాలకు వలస..!

**- మాధవరంలో వలస వెళ్లిన 200 కుటుంబాలు - ఉపాధి కల్పించడంలో విఫలమవుతున్న నాయకులు, అధికారులు - ప్రతి సంవత్సరం కొనసాగుతున్న తంతు - మా బతుకులు ఎప్పటికి మారెనో - గ్రామస్తుల ఆవేదన**

**మంత్రాలయం, అక్టోబరు26, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజంలో ఉన్నవాడు ఉన్నవాడుగానే ఉంటున్నాడు. అయితే లేనిఆవడు మాత్రం రోజురోజుకి లేనివాడుగా దిగజారుతున్నాడు. గ్రామీణ ప్రాంత జీవన విధానంలో మాత్రం మార్పులు రావడం లేదు. పేద ప్రజలు వారి కుటుంబాలను పోషించుకోవడానికి సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లక తప్పడం లేదు. పిల్లా పాపలతో ఎండనక, వాననక కష్టం చేసి వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం మండలంలోని మాధవరం గ్రామంలో సుమారు 200 కుటుంబాలు తెలంగాణ రాష్ట్రానికి వలస వెళ్లారు. పొలాల్లో కేజీల ప్రకారం పత్తి తీయడానికి వెళ్లారు. చిన్నారులు, చదువుతున్న పిల్లలు, వృద్ధులు తదితర 500 మంది వలస వెళ్లారు. గత వారం రోజులుగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి వలసలు జోరందుకున్నయి. ఈ వలసలు గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ప్రభుత్వం వలసలు నివారించేందుకు ఉపాధి పనులు ప్రవేశపెట్టినా అధికారులు, నాయకులు నిర్లక్ష్యం కారణంగా సరైన ఫలితాలను ఇవ్వడం లేదు. పని చేసినా ఎన్ని రోజులకు వేతనాలు వస్తాయో ప్రజలకు తెలియని పరిస్థితి. దీంతో వలస బాట పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్‌లు ప్రజలకు పనులు చూపించడంలో తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ముఖ్యంగా ఏపీఓ కార్యాలయం విడిచి బయటకు రాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులను సక్రమంగా పని చేయించాల్సిన నాయకులు సైతం సైలెంట్‌గా ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధి సిబ్బందికి వేతనాలు, అక్రమ సంపాదనపై ఉన్న శ్రద్ధ ప్రజలకు ఉపాధి కల్పించడంలో లేదని బహిరంగంగానే విమర్శలు ఉన్నాయి. మా బ్రతుకులు ఎప్పటికీ మారుతాయో అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు కలిసి శాశ్వతంగా వలసల నివారణకు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, కూలీలు కోరుతున్నారు.



## కదిలిన జిల్లా యంత్రాంగం

వార్తకు స్పందన...

**- వెల్దుర్తి సిహెచ్‌సిని సందర్శించిన జిల్లా అధికారులు...**

**- 13వ వార్డులో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు..ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ,డిపిఓలు**

**వెల్దుర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**



వెల్దుర్తి మండలాన్ని పట్టిపీడిస్తున్న డెంగీ జ్వరాలు అనే శీర్షికన ప్రచురణ అయిన సంగతి తెలిసిందే. ఈ కథనంపై జిల్లా య ంత్రాంగం కదిలివచ్చింది. కర్నూలు జిల్లాకలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశాల మేరకు డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్.భాస్కర్, డిపిఓ భాస్కర్, డిఎంఓ డాక ్టర్.నూకరాజు ఆదివారం వెల్దుర్తి సిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.డెంగీ జ్వరం బారిన పడిన రోగులను వారు పలకరించి వివరాలు తీసుకున్నారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక ్టర్.భాస్కర్ ఓ చిన్నారిని స్టెతస్కోప్‌తో పరీక్షించి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ముందుగా పట్టణంలోని పలువార్డులను ఆయన డిపిఓ భాస్కర్‌తో కలిసి పరిశీలించారు.13వ వార్డులో ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని వారు పరిశీలించారు.అనంతరం సిహెచ్‌సిలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత అవసరం అన్నారు. డ్రమ్ములలో పట్టుకున్న నీళ్లలో సైతం దోమలు పుట్టి ప్రబలుతాయన్నారు. ఎక్కువరోజులు నీరు నిల్వ ఉంచినట్లయితే వడబోసుకోవాలన్నారు.దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.చిన్నపాటి జ్వరం వచ్చిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు.వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు.అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికేసులు డెంగీవి ఉన్నాయంటూ, మీరు ఏమి చేస్తున్నారని సంబంధిత సిబ్బందిపై ఆగ్రహించారు. సిహెచ్‌సిలో మౌలికవసతులపై వైద్యసిబ్బంది కొరతపై పాత్రికేయులు డిఎంఅండ్‌హెచ్‌ఓను అడుగగా సిహెచ్‌సి వైద్యవిధాన పరిషత్ క్రిందకు వస్తుందని డిసిహెచ్‌కు తెలపాలన్నారు. ఇందుకు పాత్రికేయులు సిహెచ్‌సిలో మౌలికవసతులపై (సిసి కెమెరాలు,జనరేటర్ ఏర్పాటు, వైద్యసిబ్బంది కొరత) ఇదివరకు ఇదే వైద్యశాలకు వచ్చిన సమయంలో జిల్లాకలెక్టర్, డిసిహెచ్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఇఓఆర్డీ రవికిశోర్,ఎంపిపిహెచ్‌ఎస్‌లు మోహన్, అన్నమ్మ,ఎంఎల్‌హెచ్‌పిలు హసీనా, మౌనిక, సచివాలయం ఎఎన్‌ఎంలు శోభారాణి, సుధారాణి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- పట్టణంలోని పలు వార్డులలో పారిశుద్ధ్యపనులు..**

వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీలోని డెంగీజ్వరాలు వచ్చిన వీధులలో పారిశుద్ధ్యపనులను పారిశుద్ధ్య కార్మికులచే చేయించారు.బ్లీచింగ్‌పౌడర్ చల్లించారు.పట్టణంలో ఫాగింగ్ చేశారు.మురికికాల్వలలో పిచికారి చేయించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ లక్ష్మీనారాయణ**



**హొలహర్వి, అక్టోబరు 26, ప్రభాతవార్త;** కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ ప్రజలకు సూచించారు. ఆదివారం ఆయన సా ్థనిక రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత ఐదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. వర్షాలు మరో రెండు రోజులపాటు కురుస్తాయని తెలిపారు. వర్షం వచ్చే సమయంలో ప్రజలు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద, సెల్ టవర్ల కింద ఉండకూడదన్నారు. వర్షంలో ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

## క్రీడలకు పుట్టినిల్లుగా ఆత్మకూరు - అసర్ నూర్‌బేగ్

**: యూత్ గేమ్స్ జాతీయ వాలీబాల్ పి.రెహాన్ ఖాన్ ఎంపిక : ఈనెల 28, 29, 30తేదిలలో జరిగే గోవా క్రీడలో ఆత్మకూరు వాసి : జాతీయ క్రీడలకు ఎంపికైన వాలీబాల్ చాంఫియన్‌కు స్పోర్ట్స్‌క్లబ్ ఘన సన్మానం : క్రీడలో జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యం : స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా**



**ఆత్మకూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో జరిగే క్రీడలకు ఆత్మకూరు ప్రాంతం పుట్టినిల్లుగా ఉంటుందని టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు అసర్ నూర్‌బేగ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్పోర్ట్స్ క్లబ్ కార్యాలయంలో యూత్ గేమ్స్ జాతీయ వాలీబాల్ చాంపియన్ షిఫ్‌కు ఎంపికైన ఆత్మకూరు పట్టణానికి చెందిన గౌస్‌ఖాన్ కుమారుడు రెహాన్‌ఖాన్ ఎంపికైన్న సందర్భంగా స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఆధ్వర్యంలో పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిభ ఉన్న ప్రతిక్రీడాకారుడికి తమ సహకారం అందించడంలో స్పోర్ట్స్‌క్లబ్ ముందుంటుందని తెలిపారు. చదవుతో పాటు క్రీడలో నైపుణ్యం కలిగి ఉన్న ప్రతి క్రీడాకారుడినికి అన్ని విదాలుగా సహకరాలు అందించి క్రీడలో ఉత్స హం నింపడమే స్పోర్ట్స్‌క్లబ్ లక్ష్యమని కొనియడారు. ప్రభుత్వం, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో దాహాదారుడ్యనికి ఎంతో ఉపయోగం పడుతుందన్నారు. భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలకు క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. క్రీడాకారులకు అన్ని విదాలుగా సహకరిస్తున్న ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం దేవానంద్, ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలకు స్పోర్ట్స్‌క్లబ్ తరపున దన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులో క్రీడాకారులకు అన్ని రంగాలలో ప్రోత్సా హం అందించేందుకు శ్రీశైలం నియోజక వర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో క్రీడాకారులకు అండగా ఉంటాని వివరించారు. స్పోర్ట్స్‌క్లబ్ డైరెక్టర్ అలిహుసేన్, తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయద్ అసదుల్లా, ఖోఖో శిక్షణ నిర్వహకులు మహెబుబ్, రాజేష్, గౌస్‌ఖాన్, మెకానిక్ నూర్‌బేగ్ పాల్గొన్నారు.

## అమకతాడు టోల్‌ప్లాజా వద్ద చోరి

**క్రిష్ణగిరి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

క్రిష్ణగిరి మండల పరిధిలోని అమకతాడు టోల్‌ప్లాజా వద్ద ఆదివారం తెల్లవారు జామున ఓ బస్సులో రూ.25లక్షల నగదుతో ఉన్న బ్యాగ్‌ను గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు క్రిష్ణగిరి పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల మేరకు రాజస్థాన్ రాష్ట్రం సిరోయ్ జిల్లా నాగని గ్రామ వాసి ప్రస్తుతం సికింద్రాబాద్ తెలంగాణ రాష్ట్రం నందు నివసిస్తున్న ప్రవీణ్ ఆర్.రావాలి అను వెండి ఆభరణాల హోల్‌సేల్ వ్యాపారి తన వృత్తిలో భాగంగా బెంగుళూరులో వెండి ఆభరణాలు కొని హైదరాబాద్‌లో రిటైల్ వ్యాపారులకు అమ్ముటకు గాను రూ.25లక్షల నగదు తీసుకొని బెంగుళూరుకు వెళ్లేందుకు నిన్న రాత్రి బయలుదేరారు. ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు కర్నూలు బస్టాండ్ నుంచి ఏపి 02 జడ్ 0589 అను నెంబర్‌గల బస్సులో తన దగ్గర ఉన్న 25లక్షల నగదుతో పాటు హైదరాబాద్ రాయదుర్గం బస్సు ఎక్కి ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో ఫిర్యాది నిద్రపోయాడు. అదే బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బ్యాగ్ తీసుకొని అమకతాడు టోల్ ప్లాజా దగ్గర దిగిపోయారు.ఆ బస్సు డ్రైవర్‌కు అనుమానం వచ్చి ఆ ఇద్దరు ప్రయాణీకులు బస్సు ఎక్కే సమయంలో ఖాళీ చేతులతో వచ్చి బస్సు దిగే సమయంలో బ్యాగ్‌తో దిగినట్లు గుర్తించి ప్రయాణికులను ఆప్రమత్తం చేశారు.అంతట ఆ వ్యాపారి( ఫిర్యాది) తను వెండి ఆభరణాల కోసం తీసుకువెళ్తున్న 25లక్షల నగదుతో పాటు ఉన్న బ్యాగు కనిపించడం లేదని చెప్పాడు.ఈ సంఘటనపై అతను క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు.క్రిష్ణగిరి ఎస్సై క్రిష్ణమూర్తి కేసు నమోదు చేశారు.వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు దర్యాప్తు చేపట్టారు.

## మొంథా తుఫాన్ తో ముందుస్తు చర్యలు చేపట్టిన అధికారులు

**గోనెగండ్ల, అక్టోబరు 26, ప్రభాతవార్త :**

ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా డీప్యూటీ ఎంపీడీవో అనంతశయన ,కార్యదర్శి సతీష్ గ్రామ సర్పంచ్ హైమావతి మాట్లాడుతూ ఈనెల 27,28 తేదిలలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల వర్షాలు ఎక్కువ కురిస్తే ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గాను అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.ఆధిక వర్షాల కారణంగా మట్టి మిద్దేలు కూలీపోతే వారికి పునరావసకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.స్థానిక ఉన్నత పాఠశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశామని అలాగే తాగునీటి పథకాలకు విద్యుత్ అంతరాయం ఎర్పటితే తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు గాను డీజిల్ మోటర్‌లను ఏర్పాటు చేశామన్నారు.అంటువ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్త చర్యగా బ్లీచింగ్ ఫౌడర్‌ను సిద్దం చేశారు.వీదులలో వర్షం నీరు నిలువ లేకుండా ఉండేవిధ ంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు వస్తే వెంటనే అధికారులను కలవాలని వారు సూచించారు.ఆకాల వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురియనున్నాయని వాతవరణశాఖ ప్రకటించింది.కావున రైతులు,ప్రజలు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.గాజులదిన్నె య ప్రాజెక్టు లో నీటి మట్టం 376.70 మీటర్లు ఉంది కావున జీడీపీ అధికారులు హంద్రీనదికి నీటి విడుదల చేస్తున్నారు.కావున పరివాహక గ్రామాలైన గాజులదిన్నె, ఐరన్‌బండ, నేరుడుప్పల, పిల్లిగుండ్ల, లింగందిన్నె, గంజహళ్లి, హెచ్ కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, తిప్పనూరు, ఒంటెడుదిన్నె, ఎర్రబాడు, గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు, మహిళలు, పిల్లలు నీటి పరివాహక ప్రాంతాలకు వెళ్లరాదన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ విదానం మానుకోవాలి

**క్రిష్ణగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ విదానంను ప్రభుత్వంను మానుకోవాలి చుంచు ఎర్రగుడి వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం రోజు గ్రామంలో మెడికల్ కాలేజీ ప్రవేటీ కరణ పి.పి విదానంను రద్దుచేయాలని కోటి సంతకాలు చేపట్టినారు.ప్రభుత్వం వైద్యం ,విద్యను ప్రవేటీకరణ చేయడం మానుకోవాలి డిమాండ్ చేశారు.ఈ విదానంను రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు భీమిరెడ్డి, బేతేలజనార్దన్, మద్దయ్య, మదనగపాల్, పెదరాయుడు చిన్నరాముడు, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్దలతో కలశ ప్రతిష్ట

**ఆలూరు,అక్టోబరు 26,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మొలగవలి గ్రామంలో వెలసిన శ్రీతిక్క ఈరన్న స్వామి దేవాలయం నందు నూతనంగా గోపురం నిర్మించినందున ఆదివారం అత్యంత భక్తిశ్రద్దలతో కలశ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగలా సాగింది. ఆలయంపై ముందు స్వామివారి విగ్రహం అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చరణలతో గోపురంపై కలశ ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం హోమం, గంగగౌరి పూజ, నవగ్రహ పూజ. రుద్రాభిషేకం, గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ మద్యం కట్టడికే సురక్ష యాప్..

**- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, అక్టోబరు 26, ప్రభాతవార్త ;** నకిలీ మద్యం కట్టడికి సురక్ష యాప్‌ను సీఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మాధవరం గ్రామంలోని వైన్ షాపు వద్దకు వెళ్లి సురక్ష యాప్‌ను ఉపయోగించి మద్యం నకిలీదా ఒరిజినల్ అని పరీక్షించారు. ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జే బ్రాండ్స్‌తో వేలమంది ప్రాణాలు పోయాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కర్ణాటక బుడ్డీలు ప్రతి గ్రామంలో ఏరులై పారించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారన్నారు. ధనార్జనే ధ్యేయంగా గత వైసీపీ ప్రభుత్వం పరిపాలన సాగించిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం నకిలీ మద్యం కట్టడికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఎవరైనా మద్యాన్ని కల్తీ చేసినా, కల్తీ మద్యాన్ని అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. అక్రమ మద్యం బయటపెట్టడానికి ప్రభుత్వం నలుగురు ఐఏఎస్‌లను కేటాయించిందన్నారు. మంత్రాలయం టీడీపీ మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆర్.లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, విజయ్, చంద్ర, హనుమంతు, లక్ష్మయ్య, శివ, ఉసేని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 26, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకోని దేవస్థానం ఆదివారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్ష కుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించ బడింది. భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మ వార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలి

**- సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు డిమాండ్**



**దేవనకొండ, అక్టోబరు 26, ప్రభాతవార్త;** అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన అన్నదాతలను కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుని అండగా నిలవాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన అధిక వర్షాల వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అలాగే చేతికొచ్చిన అరకొరగా వచ్చిన దిగుబడి కూడా రైతు ఇంటికి తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వేలకు వేలు పెట్టుబడులు పెట్టి కళ్ల ముందే పంటలు వర్షాల ధాటికి దెబ్బతింటుంటే రైతులు కంట కన్నీరు కార్చారన్నారు. నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సమస్యలపై సోమవారం ఉదయం 10;30 గంటలకు దేవనకొండలోని బొడ్రాయి దగ్గర ఉన్న సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తామన్నారు. రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## భగవద్గీత జ్ఞానం ప్రతిఒక్కరికి సంబంధించినది

**కర్నూలు విద్య, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



భగవద్గీత జ్ఞానం ప్రతి మనిషికి సంబంధించినది అని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కర్నూలు కమిటీ అధ్యక్షుడు నాగయ ్య పేర్కొన్నారు. ఆదివారం శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో నగరంలోని బాలాజీ నగర్‌లో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ అధ్యాత్మిక గ్రంధముల జ్ఞాన ప్రచారం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఐదువేల సంవత ్సరాల పూర్వం భగవద్గీత జ్ఞానం వెలువడిందని అప్పట్లో అందరు భూమిమీద ఒకే సమాజంగా ఉన్నారని ఏ మతాలు లేవని భగవద్గీత జ్ఞానం ప్రతివ్యక్తికి సంబంధించినది అని తెలియజేశారు. సకల జీవరాసులకు భగవద్గీతను శ్రీకృష్ణభగవానుడు బోధించడం జరిగిందని ప్రతిఒక్క మానవుడు తప్పక చదివి అందులో శ్రీకృష్ణుడి భావాన్ని గ్రహించాలని తెలిపారు. త్రైతసిద్ధాంత ప్రబోధాసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కర్నూలు కమిటీ అధ్యక్షుడు నాగయ్య, కళా ్యణ్, రాఘవన్, వెంకటేష్, మధువాణి పాల్గొన్నారు.

## జీడీపీ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల

**గోనెగండ్ల, అక్టోబరు 26, ప్రభాతవార్త :**




గాజులదిన్నె ప్రాజెక్టు 4వ గేటు నుంచి ఆదివారం 1630 క్యూసెక్కుల నీటి విడుదల కొనగుతుంది. శనివారం 4,5వ గేట్ల ద్వార నీటి విడుదల చేసిన అధికారులు రాత్రి 5వ గేటు మూసి వేశారు.4వగేటు ద్వార 1630కూ ్యసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేశారు. అయితే గత నాలుగైదు రోజులుగా అడపదడప కురుస్తున్న వర్షాల కారణంగా గాజులదిన్నె ప్రాజెక్టుకు గత నాలుగు రోజుల నుంచి వరదనీరు వచ్చి చేరుతుంది. ఆదివారం ఉదయం ప్రాజెక్టుకు 300 క్యూసెక్కుల నీరు చేరుతుండటం అలాగే ఎల్లెల్సీ నుంచి 190 క్యూసెక్కులు జీడీపీ ని చేరుతుండటం తో 1630 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జీడీపీ ఏఈ మహమ్మద్ ఆలీ తెలిపారు.ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలైన మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, దేవనకొండ తదితర ప్రాంతాలలో ఒక మోస్తారు వర్షం కురియడంతో జీడీపీని చేరుతుంది. మొంథా తుఫాన్ ను దృష్టిలో పెట్టుకొని అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.

## కురువ ముకురప్ప మృతి బాధాకరం

**- కేడీసీసీ మాజీ చైర్మన్ రామిరెడ్డి**

**మంత్రాలయం, అక్టోబరు 26, ప్రభాతవార్త;**



మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కురువ ముకురప్ప ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ కేడీసీసీ చైర్మన్ మాధవరం ఎస్.రామిరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి సోదరులు మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్‌రెడ్డిలు గ్రామానికి చేరుకుని, బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముకురప్ప మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు కురువ బొజ్జమ్మ, నాగరాజుతో మాట్లాడారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ముకురప్ప సేవలు మరువలేనివన్నారు. ముకురప్ప మృతి పార్టీకి తీరనిలోటని వాపోయారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు విజయ్, ఉరుకుంద, ఆలం మహమ్మద్, కేసయ్య, భీమారెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి:ఎంఈవో..

**- కోసిగి బాలుర జెడ్పి పాఠశాలతో పాటు జంపాపురం హైస్కూల్, చింతకుంటలో ఏర్పాటు..**

**కోసిగి, అక్టోబరు 26, ప్రభాతవార్త :**



విద్యార్థులు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని అలాగే పాఠశాలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బాలయ్య తెలిపారు.. మండలంలో మూడు ప్రాంతాలల్లో ఏర్పాటు చేసిన ఆధార్ బయోమెట్రిక్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.. ఎంఈవో బాలయ్య మాట్లాడుతూ 5 నుండి 15 సంవత్స రాల వయసులోపు విద్యార్థులకు ఆధార్ అప్‌డేట్ తప్పని సరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం కోసిగి మండలంలోని చింతకుంట, కోసిగి, జంపాపురం హైస్కూళ్లలో ఆధార్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశాలు మేరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించినట్లు తెలిపారు.. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు గుర్తించి వినియోగించుకోవాలని సూచించారు..

## అనారోగ్యంతో ఉన్న హోంగార్డుకు అర్థికసాయం

**ఆళ్లగడ్డ, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



ఉయ్యాలవాడ పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న హోంగార్డు శ్రీరాములు అనారోగ్యంతో మెదడులో రక్తం గడ్డకట్టి నంద్యాలలోని ఉదయానంద హాస్పిటల్‌లో చికిత్స పొంది శనివారం ఇంటికి రాగ ఆదివారం ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, పోలీస్‌సిబ్బంది కలిసి శ్రీరాములు ఆసుపత్రి ఖర్చులకు గాను వారి కుటుంబానికి రూ.50 వేలు అర్థికసాయం అందించారు. ఈసందర ్భంగా డిఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి ఏదైనా అనుకోకుండా అనారోగ్యం వల్ల అర్థిక ఇబ్బందులు కలిగినవారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అందుకు పోలీస్ సిబ్బంది హర్షం వ ్యక్తం చేశారు.

## పురపాలక సంఘంలో నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి.. మోక్షం ఎప్పుడు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనే విషయం ఇది వరకే అందరికి తెలిసిందే. ఎన్నికలు ముగిసిన తర్వాత పురపాలక సంఘంలో అనాధికారికంగా నూతన కాంప్లెక్స్ నిర్మాణం పనులు చపడుతారా లేక అధికారికంగా ప్రభుత్వ నిధులతో కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతారా అనే విషయం తెలియాల్సి ఉన్నప్పటికి చిరు వ్యాపారుల నుంచి అక్రమ వసూలకు పాల్పడి నేటికి పురపాలక సంఘంలో నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి నిర్మాణం ఎప్పుడు అంటూ మున్సిపల్ అధికారులను చిరు వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి వ్యాపార రంగంలో అన్ని విదాలుగా నష్టపోతున్న చిరు వ్యాపారులకు పురపాలక సంఘంలో నూతన కాంప్లెక్స్ పేరుతో లక్షల రూపాయాలు వసూలు చేసి డిపాజిటర్లను మోసం చేశారా...? లేక కాంప్లెక్స్ నిర్మాణం పేరుతో ఇంక ఎన్ని నెలలు కాలయాపన చేస్తారా...? అనే విషయాని వేచిచూద్దాం.

ఈ విషయంపై ఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబును ఆదివారం ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఫోన్ రింగ్ అవుతుంది గాని కమిషనర్ తమ ఫోను ద్వారా సమాచారం ఇచ్చేందుకు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు.. ఆదివారం కావడంతో కార్యాలయంలో అందుబాటులో లేనందుకు చరవాణి ద్వారా ప్రభాతవార్త వివరణ కోరెందుకు ప్రయత్నించింది

## కళ్లు..తెరిచారు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జిల్లాలో ప్రైవేటు బస్సుల్లో భద్రతాలోపం భయపెడుతోంది. ట్రావెల్స్ బస్సులతోపాటు పాఠశాలలు, కళాశాలల బస్సులు చాలా వాటికి ఫిట్నెస్ లేకపోవడంతో నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నాయి.. జిల్లాలో సుమారు వందల సంఖ్యలో బస్సులు రోడ్డుపై తిరుగుతున్నాయి. అధికారులు. మామూళ్ల మత్తులో పిట్నెస్ లేని వాటిని వదిలిపెట్టడంతో అవి యధావిధిగా తిరుగుతున్నాయి. దీనికితోడు డ్రైవర్లకు సరైన అవగాహన లేకపోవడం కూడా ఒక కారణం. ఇక జిల్లా మీదుగా హైదరాబాద్, బెంగళూర్, పూణె, చెన్నై, అనంతపూర్, ఇటు వైజాగ్ రూట్లో నిత్యం సుమారు వంద ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. సుమారు ఐదు వేల మంది ప్రయాణికుల వరకు రాకపోకలు సాగిస్తుంటారు. వారి ప్రాణాలకు రక్షణ కరువైంది. బస్సుల వేగం అరికట్టలేకపోవడం ఒక కారణమైతే, డ్రైవర్ నిర్లక్ష్యం. కాలం చెల్లిన బస్సులు కావడం మరో కారణం. ఇలాంటి బస్సుల్లో ప్రయాణాలు చేయ వలసిన పరిస్థితులు ఉన్నాయి. ప్రధానఫిట్నెస్ లేని బస్సులకు రంగులు వేసి, లైటింగ్ పెట్టి ప్రయాణికులను ఆకర్షిస్తున్నారు. ప్రతి మూడు నెల లకు ఒకసారి బస్సుల ఫిట్నెస్ ను రవాణా శాఖ అధికారులు పరీక్షించాలి. కాని ఏడాది గడిచినా కొన్ని బస్సులకు ఫిట్నె స్ పరీక్షలు చేయకపోవడమే ప్రమాదాలకు వంటి కారణమంటున్నారు ప్రయాణికులు. ఫిట్నెస్ సర్టిఫికెట్ కాగితాలకే పరిమితం..! నిబంధనల ప్రకారం బస్సులకు ఆరు నెలలకు ఒకసారి ఫిట్నెస్ సర్టిఫికేట్ తప్పనిసరి. కానీ జిల్లాలో నడుస్తున్న చాలా బస్సులు సర్టిఫికేట్ లేకుండానే తిరుగుతున్నట్లు సమాచారం. టైర్లు జారిపోవడం, బ్రేకులు పని చేయకపోవడం లోపాలు తరచూ బయటపడుతున్నాయి. జీపీఎస్ ట్రాకింగ్, స్పీడ్ గా వర్నర్లు ఉన్నా చాలాచోట్ల అవి డిఫెక్టివ్. ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. కర్నూలు బస్సులో ఫ్యూయల్ ట్యాంక్ డిజైన్ లోపం వల్ల మంటలు త్వరగా చెలరేగాయని నిపుణులు అంటున్నారు. ప్రమాదం జరిగితేనే హడావుడి..! ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయనే ఆరోపణలు, ఫిర్యాదులు ఏళ్ల తరబడి ఉన్నవే. అత్యవసర ద్వారాలకు అడ్డంగా అదనపు బెడ్లు ఏర్పాటు చేయడం, నాసిరకం ఫైర్ సేఫ్టీ పరికరాలు, సింగిల్ డ్రైవర్లతో సుదూర ప్రయాణాలు వంటి లెక్కలేనన్ని ఉల్లంఘనలు బహిరంగ రహస్యమే. కానీ, ఇన్నాళ్లూ కంటికి కనిపించని ఈ లోపాలు, కర్నూలు బస్సు అగ్ని ప్రమాదం జరిగాక, అధికారులు కళ్లముందు కనిపిస్తున్నాయి. ఒక పాఠశాల బస్సు ప్రమాదం జరిగితే, హఠాత్తుగా స్కూల్ బస్సులపై ఖిస్పెషల్ డ్రైవ్‌ఖి మొదలవుతుంది. ప్రైవేట్ బస్సులు మంటల్లో కాలిపోయి మరణాలు సంభవించాక, రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై తనిఖీలు చేపడతారు. వందల సంఖ్యలో కేసులు నమోదు చేసి, కొన్ని బస్సులను సీజ్ చేసి తమ ఖియాక్షన్‌ఖి చూపించుకుంటారు. ఈ తనిఖీలు, తనిఖీల్లో వెలుగు చూసిన లోపాలు ఇన్నాళ్లూ అధికారులకు ఎందుకు కనిపించలేదు? ప్రమాదం జరిగాక చేసే ఈ ఖిహడావుడిఖిని, రెగ్యులర్ డ్యూటీగా నిరంతరం నిర్వహించి ఉంటే, నిన్నటి విషాదాన్ని ముందుగానే నివారించే వీలుండేది కదా? నిర్ణీత విధిని ఖియాక్షన్‌ఖి లాగా చూపించడం, రవాణా నిబంధనలు సక్రమంగా అమలు చేయించడం, వాహనాలు ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయడం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ల నిత్య విధి. తమ ఉద్యోగాన్ని సక్రమంగా, నిరంతరం నిర్వర్తించాల్సిన అధికారులు, ఒక పెద్ద ప్రమాదం జరిగిన తర్వాతే ఉలిక్కిపడి, దాన్ని ఖిప్రత్యేక కార్యక్రమంఖి లేదా ఖియాక్షన్‌ఖి లాగా ప్రచారం చేసుకోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా అధికారుల మొద్దు నిద్రను విడదీసి, కేవలం ప్రమాదాల తర్వాతే కాకుండా, ఏడాది పొడవునా పకడ్బందీగా తనిఖీలు జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే, ఈ ఖికర్నూలు ఎఫెక్ట్‌ఖి హడావుడి ముగిశాక, మళ్లీ యథావిధిగా బస్సులు నిబంధనల ఉల్లంఘనలతో రోడ్లపై పరుగులు తీయడం ఖాయం. ఆ తర్వాత మరో ప్రమాదం జరిగితే... మళ్లీ అధికారుల ఖియాక్షన్‌ఖి మొదలవుతుంది. ఈ తంతుకు తెరపడాల్సిన అవసరం ఉంది.

# కూటమి ప్రభుత్వం రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేయాలి

– రాయల్టీ వల్ల వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు
– ప్రభుత్వం వెంటనే రాయల్టీ విధానాన్ని తొలగించాలి సిపిఐ, ఏఐటియుసి రాస్తారోకో




**బనగానపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం పెంచిన రాయల్టీ జివోను వెంటనే రద్దుచేసి నష్టాల్లో నడుస్తున్నమైనింగ్ పరిశ్రమను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా ఏఐటియుసి కార్యదర్శి సుంకయ్యలు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బనగానపల్లె నియోజకవర్గంలోని నాపరాతి పరిశ్రమపై భారం మోపుతూ కొత్తగా తీసుకువచ్చినరాయల్టీ విధానాన్ని రద్దుచేయాలని ఆదివారం బనగానపల్లెలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రైవేట్ రాయల్టీ సంస్థ తీసుకురావడంతో నాపరాతి గని యజమానులు పని అపడంతో ట్రాక్టర్లయజమానులు, లారీ యజమానులు, డ్రైవర్స్ లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులు, గనిలో పనిచేసే కార్మికులు ఇలా లక్షలాది కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితివచ్చిందని ఈరాయల్టీ రద్దుచేయాలని నాపరాతి పరిశ్రమను, కార్మికులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ మరియు ఏఐటియుసి బనగానపల్లె కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. మైనింగ్ పరిశ్రమలకు కరెంటు బిల్లులు పెంచడమే బిల్లులు చెల్లించలేక, రాయల్టీ చెల్లించలేక మైనింగ్‌పరిశ్రమలు మూతవేసే పరిస్థితి వచ్చిందని వారన్నారు. రోడ్ల భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి రాయల్టీని రద్దుచేయాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ, ఏఐటియుసి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని మైనింగ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. రోజుకు రూ.650లు రాయల్టీ వసూలు చేస్తుండగా కూటమి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థ అయిన సుధాకర్ ఇన్‌ప్రాక్చర్‌కు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ సంస్థ నేడు ఐదు కిలోమీటర్లకు ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేసి ప్రతి ట్రాక్టర్‌కు రూ.2250లు రాయల్టీ వసూలు చేయడం జరుగుతుందన్నారు. నష్టాల్లో ఉన్న మైనింగ్ పరిశ్రమ పూర్తిగా కుదేలుఅయిందన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లాకార్యదర్శి రంగనాయుడు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దిన్, మండల కార్యదర్శి శివయ్య, జిల్లా సమితి సభ్యులు సంజీవులు, ఏఐటియుసి జిల్లా అర్గనైజింగ్ సెక్రెటరి శివ బాలకృష్ణ, బేతంచెర్ల సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, ప్యాపిలి సిపిఐ మండల కార్యదర్శి మహేష్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి కులాయి స్వామి, సిపిఐ మండల సమితి సభ్యులు ఖాదర్, అవుకు కార్యదర్శి నాగాంజనేయులు, కొలిమిగుండ్ల ఏఐటియుసి నాయకులు మహేష్, కార్మిక నాయకుడు సుబ్బయ్య, ట్రాక్టర్స్, డ్రైవర్లు, గని కార్మికులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి 1లక్ష ఆర్థిక సహాయం



**నందవరం, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హాలహర్వి గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న టీవీఎం చర్చి నిర్మాణానికి ఎమ్మిగనూరు పట్టణంలో నివసిస్తున్న హాలహర్వి గ్రామానికి చెందిన కీ శే మద్రి దేవసహాయం (విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్) కుమారుడు మద్రి ప్రవీణ్ కుమార్ (టీచర్) 1లక్ష రూపాయలు చర్చి నిర్మాణం కొరకు విరాళాన్ని ఆదివారం సంఘ కాపరి జాన్ మోజెష్ క్రైస్తవ చర్చి సంఘ పెద్దలకు అందజేశారు. వారు మాట్లాడుతూ చర్చి నిర్మాణానానికి సహాయం చేయడం దేవుడు ఇచ్చిన తలాంతులు బట్టి అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సంఘ కాపరి మాట్లాడుతూ మద్రి ప్రవీణ్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని మంచితనం, సహాయగుణం కలిగిన వ్యక్తులగతంలో లక్ష రూపాయలు,180 సిమెంట్ బస్తాలుఅందించారు .రెండవసారి లక్ష రూపాయలు సహాయం చేయడం జరిగిందన్నారు. సహాయం అందించిన వారికి క్రైస్తవ సంఘస్తులు శాలువా కప్పి, పూలమాలవేసి సన్మానించారు. గ్రామ క్రైస్తవ సంఘ పెద్దలు, సంఘస్తులు,యువకులు పాల్గొన్నారు.

## వెనకబడిన ఆలయాలకు కార్తీకమాస పూజా సామాగ్రి పంపిణి

– దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుల నాగమల్లేశ్వర్‌రెడ్డి



**రుద్రవరం, అక్టోబరు 26, ప్రభాతవార్తః** రుద్రవరం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వెలసి వెనకబడిన ఆలయాల్లో కార్తీకమాసంలో పూజా కార్యక్రమాలు జరగాలనే ఉద్దేశంతో దాన ధర్మ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపుగా మండలంలోని 30 దేవాలయాలకు ఆదివారం అయా గ్రామాల్లో గల అర్చకులకు, భక్తులకు పూజా సామాగ్రి అందజేసినట్లు దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగ మల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈసందర బ్ంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన ఆలయాల్లో పూజలు నిర్వహించాలనే ఉద్దేశంతో దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ తరుపున పంపిణి చేసినట్లు తెలిపారు. ఈమాసం శివునికి, విష్ణుమూర్తి ప్రీతికరమైన మాసం అన్నారు. ఈకార్తీకమాసంలో నిత్యం పూజ చేయడం వల్ల చేసిన పాపాలు హరించుకుపోతాయని భక్తుల విశ్వాసం అన్నారు.

## పాములపాడులో పోలీసుల కార్డెన్‌సెర్చ్...

– అనుమానిత వ్యక్తుల ఇళ్ళల్లో సోదాలు
– 25 మద్యం కా ్వటర్ బాటిళ్లు, 10 మోటార్ సైకిళ్ల స్వాధీనం



**పాములపాడు, అక్టోబరు 26, ప్రభాతవార్తః** పాములపాడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్‌సెర్చ్‌లో 25 మద్యం క్వాటర్ బాటిళ్లు, ఎలాంటి పత్రాలు లేని 10 మోటార్ సైకిళ్ల స్వాధీనంచేసుకున్నట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ అదేశాల మేరకు కార్డెన్‌సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు అనుమానిత ఇళ్ళల్లో, నేరచరిత్ర ఉన్నవారి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించి నట్లు తెలిపారు. చింతకుంట్ల బాలయ్య ఇంటి నుండి 25 క్వాటర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినటు ్ల తెలిపారు. ఎలాంటి ధృవపత్రాలు లేని 10 మోటార్‌సైకిళ్ళను సీజ్‌చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి అసాంఘికకార్యక్రమాలకు పాల్పడిన, శాంతిభద్రతలకు ఉల్లంఘన కలిగించినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. పోలీస్‌కార్డెన్‌సెర్చ్ నిర ంతరం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతనియామవళి పాటించాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంతో కుటుంబాలు రోడ్డునపడుతున్నాయన్నారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. మహిళలకు ప్రత్యేక చట్టాలున్నాయని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షించడం జరుగుతుందని సూచనలు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ రామేశ్వర్‌రావు, అల్లాబకాష్, కానిస్టేబుళ్లు శివకుమార్, తావేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కట్టెప్ప మృతి పట్ల సంతాపం తెలిపిన సీపీఎం నాయకులు

– సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, మండల కార్యదర్శి వెంకటేశులు



**హొళగుంద, అక్టోబరు 26, ప్రభాతవార్త;** హొళగుంద మండల సీపీఎం సీనియర్ నాయకులు జమపూర్ కట్టెప్ప(70) మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, మండల కార్యదర్శి వెంకటేశులు అన్నారు. ఆదివారం హొళగుందలోని కట్టెప్ప భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హొళగుంద మండలంలో 1986లో సీపీఎం మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ నాయకత్వంలో పార్టీని స్థాపించి పార్టీ సభ్యుడిగా, హమాలీ సంఘం నాయకుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కడ వరకు ఎర్రజెండాతో ఉంటూ సెప్టెంబరు 25న శనివారం అనారోగ్యంతో మృతిచెందడం అందరినీ కలిచి వేసిందన్నారు. కట్టెప్ప ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని, ఆయన కుటుంబానికి అండగా పార్టీ ఎల్లవేళలా పని చేస్తుందని తెలిపారు. కట్టెప్పకు భార్య సోమమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు క్రిష్ణ, షాకీర్, మల్లయ్య, నాగరాజు ఉన్నారు.

## మోసం చేసిన వ్యక్తి ఇంటిముందు బైఠాయించిన బాధితురాలు



**ఆళ్లగడ్డ, అక్టోబరు 26, ప్రభాతవార్తః** ఏలుకుంటానని మాటిచ్చి బాధితురాలిని లొంగదీసుకొని రహస్యంగా పెళ్లి చేసుకున్నారు. తీరా కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడంతో మాట మార్చారు. అందుకు బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆళ్లగడ్డలోని మోసం చేసిన వ్యక్తి ఇంటిముందు బైఠాయించింది. వివరాల్లోకి వెళ్లితే రుద్రవరంకు చెందిన అరుణకుమార్ అదే మండలంలోని ఆలమూరు సచివాలయంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తుండేది అదే సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సైపుద్దిన్ అనే వ్యక్తి అరుణను మాయమాటలతో లోబరుచుకొని పెళ్లి చేసుకొని ఆమె వద్ద నుండి అందినకాడికి డబ్బుతీసుకొని అవసరం తీరాక ఇప్పుడు తను ఏవరో తెలియదంటూ దుర్భాషలాడడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదుచేయగా కేసు నుంచి తప్పించుకునేందుకు ఆ అమ్మాయిని మళ్లి మాయమాటలతో మోసం చేసి కేసు బయటపడేందుకు ప్రయత్నాలుచేస్తుండడంతో బాధితురాలు మాలల సంక్షేమం, అభివృద్ధి సంఘం నాయకులను కలిసి తన భర్త ఇంటిముందు ధర్నాకు దిగింది. అయితే కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఇలాంటిచర్యలు చేపట్టరాదని ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐ నగినా సర్దిచెప్పి బాధితులను అక్కడి నుండి పంపారు, ఈసందర్భంగా మాలల సంక్షేమం, అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పరిణయం సుధాకర్ మాట్లాడుతూ మైనార్టీలు ఎంతో పవిత్రులుగా ఉంటారని ప్రతిరోజు ఐదుపూటల నమాజ్ చేసేవారు ఇలా దళిత మహిళను మాయమాటలతో లోబరుచుకోవడం దారుణమన్నారు. ఆమె ధనమానాలను దోచుకున్న వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత మహిళ అరుణకుమారికి న్యాయం జరిగేంతవరకు రాజ్యాంగ బద్దంగా తమసంఘం అండగా ఉంటుందన్నారు.


## నేడు మెగా రక్తదాన శిబిరం

**ఆళ్లగడ్డ, అక్టోబరు 26, ప్రభాతవార్తః**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాల సందర బ్ంగా అక్టోబరు 27 సోమవారం ఉదయం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తునా ్నమని ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ తెలిపారు. ఆదివారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత ్సవాల సందర్బంగా స్టేట్ రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ప్రజల రక్షణ కోసం వారి త్యాగాన్ని గుర్తుచేస్తు నిర్వహించనున్న ఈకార్య క్రమానికి అన్నివర్గాల ప్రజలు హాజరయి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## విద్యుత్ స్థంబాలకు అమడదూరములో ఉండండి

**కోవెలకుంట్ల, అక్టోబరు 26, ప్రభాతవార్త :**



ఎడ తెరపి లేకుండా నిత్యము వర్షాలు కురుస్తున్నందుకు వల్ల ప్రజలు విద్యుత్ స్థంబాలకు అమడ దూరములో ఉండాలని ఎడిఈ సతీకుమారరెడ్డి చెప్పారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున తడిసిన కరెంటు స్థంబాన్ని ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ లైన్‌కి తగులుతున్న చట్టెను ముట్టుకోవద్దని చెట్లు కూడా షాక్ కొడతాయని చెప్పారు. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్ములు తగిలితే సంబందిత అదికారికి వెంటనే పిర్యాదు చేయాలన్నారు. పార్కులల్లో గానీ స్టేడియంల్లో గానీ విద్యుత్ స్థంబాలను ముట్టుకోవద్దన ఇంట్లో ఉనకప స్విచ్ బోర్డులను తడి చేతులతో తాకరాదని బయట ఉండే లైట్లు నీటిలో తడిపకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబందించిన వస్తువులను తడి చేతులతో తాకరాదన్నారు. చిన్కన పిల్లలు కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలి.ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేమరాదన్నారు. గాలి దూమారము వర్షం వలన తెలగిన విద్యుతన వైయర్లుముట్టుకోవదన్నారు. ఖఇంట్లో ఉన్న వాటర్ హీటరు స్వచ్ ప్లగ్ తీసిన తర్వాత నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవచ్చున్నారు. ఉరుములు మెరుపులు వర్షం పడేటప్పుడు డిస్ కనెక్షన్ తీసివేయాలన్నారు. వర్షషం పడుతున్నపుడు టివి ఫ్రిడ్జ్ వాటర్ మోటార్స్ కంప్యుటరల యొక్క స్వీచ్‌లు అప్ చేయాలన్నారు. లేదంటే వైర్లు షార్ట్‌స్యూట్ అయ్యే అవకాశము ఉందన్నారు. కరెంటు లైన్‌కింద సెల్ పోన్ మట్లాడరాదని ఇంట్లోకి వచ్చే సర్వీసు వైరు ఏదైనా డ్యామెజ్ అయితే సంబందిత అదికారిదృస్టికి తీసుకురావాలన్నారు. ప్రతి కరెంటు వస్తువు కు ఎర్త్ తప్ప నిసరిగా ఉండాలని చెప్పారు.

## ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సులో పగిడ్యాల లక్ష్మాపురం విద్యార్థుల మధ్య గర్షణ

: లక్ష్మాపురం అంచవద్ద ఆర్‌టిసి బస్సు ను నిలిపివేసి విద్యార్థులు నిరసన
: స్తంభించిపోయిన రాకపోకలు ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర రంగప్రవేశం
: విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్‌తో సద్దుమణిగిన సమస్య



**పగిడ్యాల, అక్టోబరు 26, ప్రభాతవార్త :** ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సులో పగిడ్యాల, లక్ష్మాపురం విద్యార్థుల మధ్య గర్షణ జరిగింది. లక్ష్మాపురం అంచవద్ద తమ పిల్లలపై దాడీకి పాల్పడిన వారికి, వారిని ప్రోత్స హించిన కండెక్టర్‌కు మందలించాలనీ లక్ష్మాపురం అంచవద్ద ఆర్‌టిసి బస్సు ను నిలిపివేశారు. రాకపోకలు 8గంటల నుండి 11గంటలవరకు నిలిచిపోయాయి. సమాచారం తెలియడంతో సంఘటనా స్థలానికి ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర సిబ్బందితో చేరుకున్నారు. దాడీకిపాల్పడిన విద్యార్థుల తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి వారి ఇళ్లకు పంపివేసిన సంఘటన పగిడ్యాల మండలంలో శనివారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు నందికొట్కూరుకు ఆర్‌టిసి డిపో నుండి బస్సు శుక్రవారం సాయంత్రం 5గంటలకు సంకిరేణిపల్లెకు బయలు చేరింది పగిడ్యాల, లక్ష్మాపురంకు చెందిన ఐదు మంది విద్యార్థులు బస్సు లో ఎక్కారు. ప్రాతకోట, భాస్కరాపురం గణపురం బస్సు లో వెళ్లవచ్చుకదా సంకిరేణిపల్లె బస్సు లో ఎందుకు ఎక్కారనీ అన్నడంతో విద్యార్థుల మధ్య వాగ్వివాదం జరిగింది. లక్ష్మాపురం అంచవద్ద విద్యార్థులు దిగుతున్న నేపథ్యంలో ముగ్గురు విద్యార్థులపై పగిడ్యాల విద్యార్థులు చేయి చేసుకునా ్నరు. ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు చెప్పారు. సంకిరేణిపల్లె నుండి తిరిగి నందికొట్కూరుకు వెళ్తున్న బస్సు ను లక్ష్మాపురం అంచవద్ద ఆపి విద్యార్థులను పురిగొల్పి దాడీ చేయించడానికి కారణం కండెక్టర్ అనీ ఆయనను నిలదీశారు. అధికారుల ఆదేశాలమేరకు ప్రాతకోట వైపు వెళ్లె బస్సు లో లక్ష్మాపురం విద్యార్థులు వెళ్లవచ్చని చెప్పారనీ తెలిపారు. అధికారులతో మాట్లాడుతామనీ చెప్పి 30 నిముషాలు అపారు. కంట్రోలర్ వాళ్లు సంకిరేణిపల్లెకు వెళ్లె బస్సు లో ప్రయాణికులు ఎక్కువగా ఉంటారని ప్రాతకోటకు వెళ్లె బస్సు లో వెళ్లవచ్చని చెప్పారనీ కండెక్టర్ చెప్పారు. డిఎంకు ఫోన్ చేయగా లక్ష్మాపురం విద్యార్థులు సంకిరేణిపల్లె బస్సు లో ఎక్కవద్దని కండెక్టర్‌కు చెప్పలేదనీ చెప్పారు. అలా చేయడం మంచిది కాదనీ కండెక్టర్‌ను ముచ్చుమర్రి ఎస్ఐ నరే ంద్ర మందలించారు. లక్ష్మాపురం విద్యార్థులపై చేయిచేసుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అదేవిధంగా లక్ష్మాపురం విద్యార్థుల తల్లిదండ్రలకు సర్చిచెప్పి పంపించారు. దీంతో అందరు ఒక్కసారిగి ఊపిరిపీల్చుకున్నారు.

## 31న ఏఐటియుసి 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**పత్తికొండ,అక్టోబరు 26,ప్రభాతవార్త:** ఈ నెల 31న తేదీన జరిగే ఏఐటియుసి 105వ వ్యవస్తాపక దినోత్స వాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక చదువుల రామయ్య భవన్‌లో తాలుకా అధ్యక్షులు జి.నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా డిప్యూటి కార్యదర్వి ఎన్.కృష్ణయ్య, మండల కార్యదర్వి కారుమంచి, తాలుకా ప్రధాన కార్యదర్శి రంగన్నలు హాజరయ్యారు. కృష్ణయ్య మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్రం రాక ముందు నుంచి సాధించుకున్న చట్టాలకు తిలోదకాలు పెట్టడం జరిగిందని, పని గంటల కోసం, శ్రమ దోపిడి విముక్తి కొరకు ఆనాడు 1886లో ప్రపంచ కార్మికులారా ఉకం కండి అని వేలాది కార్మికులంతా 8గంటలపని దినం కోసం ప్రాణాలు అర్పించి సాధించుకోవడం జరిగిందని, నరేంద్రమోడీ ప్రభుత్వం సంస్థలన్నింటిని ప్రైవేట్ పరం చేసి కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా పని గంటలు పెంచి శ్రమనుదోచుకోవడానికి పెట్టుబడులదారులకు అనుకూలంగా ఉండే 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేయడం జరిగిందన్నారు. భవిషత్‌లో ఉదృతమైన పోరాటాలకు సన్నద్ధం కావాలని 31న జరిగే వ్యవస్తాపక దినోత్స వాన్ని భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. నాయకులు మాదన్న, సుంకమ్మ,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళా కుట్టు మిషన్లు పంపిణి చేసిన టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి



**ఆలూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళా సాధికారత సాధ్యమని ఆలూరు నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ వారి సహాకారంతో రూ.14 వేల విలువ చేసే కుట్టు మిషన్ సబ్సిడి ద్వారా రూ.6700 లకు నియోజకవర్గంలోని మహిళలకు అందజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగకరమని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుభంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ పై పోలీసులు స్పెషల్ డ్రైవ్



**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, సబ్ డివిజన్ ఎఎస్పీ ఎం.జావళి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ మల్లికార్జు గుప్త ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా 22 మంది మైనర్లకు కౌన్సి లింగ్ నిర్వహించి ఒక్కొక్కరికి రూ.5 వేలు జరిమాన విధించారు. అనంతరం తల్లి దండ్రులను, సంరక్ష కులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సి లింగ్‌లో వారికి భద్రత మైనర్లు వాహానాలు నడపడం వలన కలిగే పరిణామాలు, వివరించి ఇకపై మైనర్లు వాహానాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోండి..

– భారీ తుఫాన్ ప్రభావంపై విద్యుత్‌శాఖ ఏఈ సూచనలు..

**కోసిగి, అక్టోబరు 26, ప్రభాతవార్త :**



రానున్న మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రమంతటా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీంతో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కోసిగి విద్యుత్‌శాఖ ఏఈ వీరేష్ తెలిపారు..ఈ మేరకు ఆయన పలు సూచనలు చేసారు.. ఇందులో భాగంగావిద్యుత్ స్థంబంను తాకరాదని, ఎక్కడైన వైర్లు తెగిపడినా లేక స్థంబాలు విరిగినా వాటికి దూరంగా ఉండి వెంటనే సంబందిత శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు..ఇక ఇంటిలో తడి చేతులతో, తడి వస్తువులతో విద్యుత్ పరికరాలను తాకరాదని, పాడైపోయినవిద్యుత్ వైర్ల ను, విద్యుత్ వస్తువులను సొంతంగా మరమ్మత్తులు చేసుకునే ప్రయత్నం చేయరాదన్నారు..ముఖ్యంగా విద్యుత్ వస్తువులను పిల్లలకు దూరంగా ఉంచాలన్నారు..పొలాల్లో మోటర్ స్టార్టర్‌లను నేరుగా తాకరాదని, విద్యుత్ లైన్లకింద, స్థంబాల దగ్గరముఖ్యంగా ట్రాన్స్ ఫార్మర్‌ల వద్ద దగ్గరగా నిలవరాదన్నారు..వర్షాలు పడే సమయంలో అవసరమైతేనే తప్ప బయటకి రాకూడదన్నారు.విద్యుత్ సమస్యలు ఉన్నాయని తెలిస్తే వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేయాలని, ఇందుకు సంబందించి చరవాణి సంఖ్యలు లైన్ ఇన్స్ పెక్టర్ 9154791921, 9493459109లకు గానీ లేదా ఏఈ వీరేష్ చరవాణి సంఖ్యలు 9440813388అనే వాటికి ఫోన్ చేయాలని కోరారు..

## జంగమ సామాజికవర్గం రాజకీయ సామాజికవర్గాల్లో వెనకబడి ఉంది



**కర్నూలు విద్య, అక్టోబరు 26, ప్రభాతవార్తః** జంగమ సామాజిక వర్గం రాజకీయ సామాజిక వర్గాలోల ఎంతో వెనకబడి ఉందని రాష్ట్ర జంగ మహేశ్వర సంక్షేమ సంఘం అధ్యక్షులు శివశ్రీ జెపి మల్లిఖారు ్జనయ్య అన్నారు. ఆదివారం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఏపీ రాష్ట్ర జంగమహేశ్వర సంక్షేమ సంఘ ప్రమాణస్వీకారం జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్‌లోని అని ్న జిల్లాల్లోని వీర శైవ జంగం మహేశ్వర బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జంగమహేశ్వర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా శివశ్రీ జెపి మల్లిఖార్జునయ్య, కార్యధ్యక్షులుగా శివశ్రీ యుఎం రుద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా శివశ్రీ ఎఎం విజయ్‌కుమార్‌స్వామి, ఉప కోశాధికారిగా శివశ్రీ ఆర్ శివకుమార్, గౌరవాధ్యక్షులుగా శివశ్రీ జె చెన్నబసయ్య, గౌరవ సలహాదారుగా శివశ్రీ చం ద్రయ్య, ఉపాధ్యక్షులుగా ఎం నటరాజు, సహకార్యదర్శిగా ఎం మల్లిఖార్జునయ్య, కార్యనిర్వాహణ కార్యదర్శిగా శివకుమార్ తదితర సభ్యులను, ఎక్స్ అఫిషియో సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలోని జంగమహేశ్వరులకు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ జంగమ సామాజికవర ్గం రాజకీయ సామాజికవర్గాల్లో వెనకబడి ఉందని వారిలో చైతన్యం తీసుకురావడం వీరశైవ ధర్మ పరిరక్షణ సంఘానికి గుర్తింపుతీసుకురావడం మా ప్రథమ కర్తవ్యమని అలాగే ప్రతిసారి శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యుత్వం కొరకు మనకు హక్కు ఉండి కూడ సాధించుకోలేకపోతున్నామని ఆసమస్యను అధిగమించేందుకు ప్రభుత్వాన్ని ఆర్డినెన్స్ ఇచ్చేవిధంగా సంఘం ద్వారా కృసిచేయాలని సంకల్పించినట్లు తెలిపారు.

## నకిలీ మద్యం అరికట్టేందుకు సురక్ష యాప్

: టిడిపి మండల అధ్యక్షుడు జి మల్లికార్జున , సొసైటీ చైర్మన్ నరసప్ప



**పెద్దకడబూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** నకిలీ మద్యం అరికట్టేందుక రాష్ట్ర ప్రభుత్వము ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష అనే యాప్ ను తీసుకురావడం జరిగిందని టిడిపి మండల అధ్యక్షులు జి మల్లికార్జున చిన్న తుంబలం సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్పలు అన్నారు ఆదివారము నకిలీ మద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హాయంలో నకిలీ మద్యం దంత నడిచిందని ఆనిందను వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు మద్యం ప్రియులకు నాణ్యమైన మద్యం అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎక్సైస్ శాఖను అప్రమత్తం చేసి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు సురక్ష యాప్ ద్వారా క్యూ ఆర్ కోడు తీసుకురావడం జరిగిందని ఎవరికైనా అనుమానం వస్తే క్యూ ఆర్ కోడ్ ను స్కానింగ్ చేస్తే మద్యానికి సంబంధించిన మొత్తం వివరాలు తెలుస్తాయన్నారు అనవసరంగా వైసీపీ నాయకులు మద్యంపై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు నకిలీ మద్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంపాడు మునెప్ప హెచ్ మరవణి నాయకులు శివ చెన్నకేశవ బాపులదొడ్డి నాగరాజు నాగలాపురం అనుమయ్య పాల్గొన్నారు

## తేదేపా ప్రభుత్వంలో వైసీపీది హవా..

– మనస్థానికి గురైన సొసైటీ డైరెక్టర్



**మద్దికెర, అక్టోబరు26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో మత్స్యకారుల సంఘానికి అధినేతగా వైసీపీకి చెందిన ప్రధాన నాయకుడు గత కొన్ని సంవత్స రాలుగా హవా కొనసాగిస్తున్నాడని సొసైటీ డైరెక్టర్ సుగులప్ప ఆరోపించారు. మద్దికెర మండలంలోని వివిధ చెరువుల్లో చేపల పెంపకం కోసం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు పరిపాలన సంపూర్ణంగా కొనసాగుతూ ఉన్నప్పటికీ మత్స్యకారులకు టీడీపీ పాలనలో అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో మత్స్యకారులు మండలంలో అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు చొరవ తీసుకుని బెస్త, మడ్డి, తెలుగు వర్గాలకు చెందిన అనేక వర్గాలకు న్యాయం చేశాడన్నారు. ప్రస్తుతం వైసీపీ వర్గానికి చెందిన ఒక నాయకుడు ఆధిపత్య పోరు కొనసాగిస్తూ ఒక్కొక్క కుటుంబంతో రూ.2500 చొప్పున వసూలు చేసి కమిటీలో సభ్యత్వం ఇప్పిస్తానని నమ్మబలికి వారికి మోసం చేయడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అందరికీ సమన్యాయం చేకూరుతుందని హామీ ఇచ్చినట్లు డైరెక్టర్ సుగులప్ప తెలిపారు.

## వ్యక్తి మృతి

**కోవెలకుంట్ల, అక్టోబరు 26, ప్రభాతవార్త :**

కోవెలకుంట్లమ పట్టణంలోని సుస్మితా ఏజెన్సీ వద్ద దస్తగిరి (37) అనే వ్యక్తి మీతి చెందాడని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు యస్ఐ తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామానికి చెందిన దస్తగిరి (30) అనే వ్యక్తి కోవెలకుంట్ల పట్టణంలోని బస్టాండు దగ్గరలో ఉన్న సుస్మితా ఏజెన్నీ వద్ద మృతి చెంది ఉన్నాడని చెప్పారు. ఉదయం 11.30నిమిషాలకు మృతి చెందాడు కారణాలు తెలియవని చెప్పారు. మృతుని తల్లి నాగలక్షుమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని యస్ఐ చెప్పారు.

## సద్దుమనిగిన శ్రీభీమలింగేశ్వర స్వామి ఆలయ వివాదం



**కోడుమూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త ః** కోడుమూరు పట్టణంలో వెలసిన పూరాతన దేవాలయమైన శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో గత వారం రోజుల నుంచి భక్తుల పూజలపై ఏర్పడిన వివాదానికి తెరపడింది. ఇక్కడి ఆలయంలో ఇది వరకు పూజలు గావిస్తున్న ఆలయ పూజారిపై వచ్చిన విబేధాలపై ఆలయంకు తాళం వేసే వరకు సమస్యలు తలెత్తాయి. ఈ విషయంపై గ్రామంలోని అన్ని వర్గాల ప్రజ లంతా ఎంతో కాలం నుంచి నిత్యపూజలందుకున్న భీమలింగేశ్వరస్వామి ఆలయంలో తలెత్తిన వివాదా లకు పూజలు ఆగిపోయే స్థాయికి చేరుకోవడమే గాక ఈ సమస్య స్థానిక పోలీసు అధికారుల దాక వెళ్లడం గమనార్హం. దీంతో ఈ సమస్యను గ్రామస్థులు కోడుమూరు మండల దేవదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయ్యారు. స్పందించిన దేవదాయ శాఖ అధికారులు గురురెడ్డి ఆదివారం ఉదయం ఆలయంకు చేరుకొని ఇక్కడకు వచ్చిన గ్రామ పెద్దలు,ప్రజలతో చర్చించారు.ఇక్కడున్న ఆలయంకు దేవదాయ శాఖ పరిధిలో 12 ఎకరాలు మాన్యభూమి ఉందన్నారు. ఈ భూమి కింద వచ్చే ఆదాయంతో ఇది వరకు ఉన్న పూజారితోనే నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. నేటి నుంచి కూడా పూజారి రంగస్వామితోనే పూజలు జరుగుతాయని ప్రజలకు సూచించారు. పూజా కార్యక్రమ విషయంలో ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన వెంటనే తన దృష్టికి తీసుకురావాలి కానీ పూజలను అడ్డుకోవడం తగదన్నారు. అంతే గాక పూజల విషయంలో హిందు మనోబావాలను దెబ్బతీసే పరిస్థితికి తీసురురాదన్నారు. ఎంతో పూరాతన దేవాలయంగా ఉన్న శ్రీ భీమలింగేశ్వర స్వామికి వచ్చే భక్తులు ప్రతి రోజు ప్రశాంతంగా పూజలు చేసుకోవాలన్నారు. దేవదాయ శాఖ అధికారులు,గ్రామ పెద్దలు,మహిళల సమక్షంలో ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలైన బరుసు రఘునాథ్‌రెడ్డి, డీలర్ క్రిష్ణారెడ్డి, బైటింటి రమేష్ నాయుడు, పెనుమాడ నాగరాజు,రమేష్,నర్రా నాగేశ్వరరావు, బొజ్జిరెడ్డి, ప్రభాకరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మహేష్‌నాయుడు, సురేంద్ర, వీరేష్ పాల్గొన్నారు.

## వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

**మహానంది, అక్టోబరు 26, ప్రభాతవార్తః**

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని అటవీశాఖ డిప్యూటి రేంజ్ అధికారి హైమావతి హెచ్చరించారు. శనివారం అటవీశాఖ ఉన్నతాధికారుల అదేశాల మేరకు మహానంది గ్రామంలో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో వన్యప్రాణులు, అడవులు గురించి అవగాహన కల్పించారు. ఏవరైనా వన ్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవన్నారు.ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ నాగేంద్ర, ఎఫ్‌బివో రాణాప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్లు ఉన్నారు.

# అప్పటికే బైక్ పక్క నుంచి.. రెండు బస్సులు వెళ్లాయి..!

**: వీ కావేరీ ట్రావెల్స్ బస్సు బైక్ ను గుర్తించలేదు**

**: బైక్ నల్ల రంగు కావడంతో గుర్తించలేదంటున్న డ్రైవర్**



**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** వి కావేరి బస్సు దగ్ధం కేసులో మరికొన్ని విషయాలు వెలుగులో వచ్చాయి. బస్సు ప్రమాదం జరగడానికి ముందే యాక్సిడెంట్ అయిన బైక్ రోడ్డుపై పడి ఉంది. ఆ బైక్ ను పక్కకు తీసేందుకు మృతుడు శివశంకర్ మిత్రుడు ఎర్రి స్వామి ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే రోడ్డుపై వేగంగా బస్సులు వస్తుండటంతో బైకును పక్కకు తీయలేకపోయాడు. బైక్ యాక్సిడెంట్ జరిగిన తర్వాత రెండు ట్రావెల్స్ బస్సులు బైకును గుర్తించి పక్కనుంచి వెళ్ళిపోయాయని ఎర్రి స్వామి చెబుతున్నాడు. తర్వాత వచ్చిన వి కావేరి బస్సు మాత్రం బైక్ పైనుంచి వెళ్ళిందన్నాడు. దీంతో బైక్ బస్సు కింద ఇరుక్కుని వెళ్లిపోయిందని, కొద్దిసేపటికి బస్సు కింద నుంచి మంటలు వ్యాపించాయని చెబుతున్నాడు. ఈ ప్రమాదంలో కావేరీ బస్సు కన్నా ముందు రెండు బస్సులు వెళ్లాయని వారు బైకును గుర్తించి పక్క నుంచి వెళ్లారని చెబుతున్నాడు. అయితే ఈ బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య మాత్రం తాను బైకు గుర్తించలేదని చెప్పన్నాడు. అందుకు కారణం బైకు నల్ల రంగులో ఉందని పోలీసులకు వివరణ ఇచ్చాడు. బైక్ కనిపించకపోవడంతోనే బైక్ పై నుంచి బస్సు వెళ్లిందన్నాడు. అంతేగాక వర్షం కారణంగా బ్రేక్ వేస్తే ప్రమాదం జరుగుతుందని బ్రేక్ వేయలేదన్నాడు. అయితే మంటలు వ్యాపించే వరకు బస్సు ఎందుకు ఆపలేదనే విషయంపై స్పష్టత ఇవ్వడం లేదు. ఏది ఏమైనా బైకర్ మద్యం సేవించి రోడ్డు డివైడర్ కు ఢీకొట్టాడు. రోడ్డుపై పడి ఉన్న బైకును గుర్తించిన బస్సులు పక్క నుంచి వెళ్లాయి. గుర్తించని డ్రైవర్ లక్ష్మయ్య బైక్ పైనుంచి వెళ్లడమే ప్రమాదానికి కారణం. అంతేగాక బైక్ పై నుంచి బస్సు ఎక్కిందని తెలిసిన వెంటనే 100 మీటర్ల లోపే బస్సును ఆపి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని నిపుణులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ ప్రమాదంలో బైకర్ తప్పు కొంత ఉన్నప్పటికీ బైకును గుర్తించలేనంత గుర్తించకపోవడం డ్రైవర్ తప్పు. బైక్ ఢీకొట్టిన విషయం తెలిసి కూడా బస్సును ఆపకపోవడం మరో తప్పని స్థానికులు చెబుతున్నారు.

ఈ విషయంలో పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. బస్సు దగ్ధం పై రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు అందులో ఏ1 ముద్దాయిగా డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య ను పేర్కొనగా, ఎ2 ముద్దాయిగా వి కావేరి ట్రావెల్స్ యాజమాన్యంను పేర్కొన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యము ట్రావెల్స్ యాజమాన్యం తప్పుల కారణంగా ప్రమాదం జరిగినట్లు అభియోగాలు నమోదు చేశారు.

బైక్ యాక్సిడెంట్ పై మరో కేసును నమోదు చేశారు. శివశంకర్ మద్యం తాగి బైకును నిర్లక్ష్యంగా నడపడంతో బైక్ రోడ్డు డివైడర్ ను ఢీకొని ప్రమాదం జరిగినట్లు కేసులో పేర్కొన్నారు. ఇందులో బైకర్ మిత్రుడు ఎర్రి స్వామి ఫిర్యాదారుడుగా చూపించారు. పోలీసు విచారణ కొనసాగుతోంది.

# ఆయుధాల ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ పోలీసు అమర వీరుల వారోత్సవాలు









**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ ఆయుధాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 26 మరియు 27 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు రోజుల పాటు కొనసాగుతుంది. ప్రతీ ఏటా పోలీసు అమరవీరుల స్మారకార్థం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా మాట్లాడుతూ, పోలీసులు తమ విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థులు అవగాహన పొందడం అవసరమని చెప్పారు. విద్యార్థి దశ నుంచే పోలీసు వ్యవస్థ, ఆయుధాల వినియోగ విధానం తెలుసుకోవడం సమాజ అవగాహనకు దోహదం చేస్తుందన్నారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ, అమర వీరుల వారోత్సవాల భాగంగా నిర్వహిస్తున్న ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీసు విధుల్లో ఉపయోగించే పరికరాలు, ఆయుధాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ప్రదర్శనలో .22 రైఫిల్, .303 రైఫిల్, ఏకే 47, 9 ఎం.ఎం కార్బైన్, ఇన్సాస్ రైఫిల్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, 51 ఎం.ఎం మోటార్, మల్టీ సెల్ లాంచర్, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్, డ్రోన్ కెమెరాలు, బాంబ్ డిటెక్టర్, స్పీడ్ లేజర్ గన్, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ పరికరాలు, బాడీ వోన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ వంటి పలు ఆయుధాలు, పరికరాలను ప్రదర్శ నలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు పోతలరాజు, జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు గ్రీవెన్స్ ప్రజాపిర్యాదుల స్వీకరణ



**నంద్యాల, అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి** ఈ నెల 27న సోమవారము నంద్యాల పట్టణంలోని కలెక్టరు కార్యాలయంలో గ్రీవెన్సు ప్రజా పిర్యాదుల స్వీకరణ నిర్వహించ డము జరుగుతుందని కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రీవెన్సు కార్యక్రమం జిల్లా కేంద్రములోనే కాకా డివిజన్ నియోజక ,మండల స్థాయిలో నిర్వహించడము జరుగుతుందని అమె చెప్పారు. ఈకార్యక్రమము ఉదయ 9.30నిమిషాలకు నిర్వహించడము జరుగుతుందని కావున జిల్లా స్థాయి అదికారులు అందరు తప్పక హాజరు కావాలని అమె అదేశించారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు

**: ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి, అక్టోబర్, 26, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే బుసినై విరుపాక్షి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఆదివారం, ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండలం ,రామదుర్గం , నగరదోణ, నేమకల్ గ్రామలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ,రచ్చ బండ కార్యక్రమం ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని ఉద్దేశంతోనే పార్టీ అధ్యక్షులువైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలలోకి వెళ్లి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేస్తూ పేదలకు వైద్యం అందకుండా పోతుంది ఆరోపించారు. పి సి పి విధానాన్ని రద్దు చేసేందుకే కోటిసంతకాల సేకరణ చేస్తున్నాము అని అన్నారు ఒక్క సంతకం చేయండి.ప్రజా ఉద్యమంలో మీరూ భాగస్వాములు కండి పి పి పి విధానాన్ని రద్దు చేసేంతవరకు మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటామని అన్నారు.అదేవిధంగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి సమక్షంలో గ్రామ అనుబంధ విభాగాల కమిటీని నియమించడం జరిగింది..ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల నాయకులు, వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జలహారతి



**మహానంది, అక్టోబరు 26, ప్రభాతవార్తః** కార్తీకమాసం సందర్భంగా సోమవారం సాయంత్రం జలహారతి కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వేదపండితులు రవిశంకర్ అవధాని ఆదివారం తెలిపారు. ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజ చేసి సారే సమర్పించిన అనంతరం ప్రత్యేక హారతుల కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహానంది పుణ్యక్షేత్రంలో స్వయంబుగా వెలసిన పరమశివుని చెంతనుండి నిరంతరంగా గంగాదేవి ప్రవహిస్తున్న విషయం తెలిసిందే. గత సంవత్సరం మొదటిసారిగా ప్రారంభించిన జలహారతి కార్యక్రమం భక్తులను ఎంతో భక్తిభావాన్ని పెంచింది. అదేక్రమంలో ఈసంవత్సరం కూడ కార్తీకమాసం పూర్తి అయ్యేంతవరకు ప్రతి సోమవారం జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# కర్షకుడి కష్టానికి.. ప్రకృతి కన్నెర...!

**: మొలకెత్తిన మొక్కజొన్న సాగు**

**: కొనుగోలు కేంద్రాలు లేక రోడ్లపైనే**

**: రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం**

**: మొక్కజొన్న రైతులకు కూటమిలో.. కన్నీరే మిగిలింది**







**ఆత్మకూరు,అక్టోబర్26,ప్రభాతవార్త:** ఎడతెరిపి లేని భారీ వర్షాలతో కర్షకుడి కష్టానికి ప్రకృతి కన్నెర చేయడంతో అరకొర పండిన మొక్కజొన్న పంట చేతికి వచ్చిందని ఆనంద పడిన రైతన్నలకు మళ్లీ వర్షాలు రావడంతో కర్షకుడికి మిగిలింది కన్నీళ్లే అని చెప్పవచ్చు. కొనుగోలు కేంద్రాలు లేక రోడ్లపైనే కర్షకుడి కష్టాలు ఉండడంతో మొక్కజొన్నపంట చేతికి రావడం గింజలు ఆరబెట్టుకునేందుకు రోడ్డుపై ఉండడంతో గత నాలుగు రోజుల నుంచి పడుతున్న భారీ వర్షాలకు కర్షకుడు పండించిన మొక్కజొన్న పంట మొలకెత్తడంతో కన్నీరుమున్నీరు అవుతున్నారు. భారీ వర్షాలతో అడుగడుగున నష్టపోతున్న కర్షకుడికి చివరకు మిగిలింది. మొలకెత్తిన మొక్కజొన్న దిగుబడి అని చెప్పవచ్చు. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని కరివేన గ్రామ సమీపంలో రైతులు మొక్కజొన్న పంట సాగుచేసి తమ గింజలను అరబెట్టుకునేందుకు రోడ్డుపై వచ్చిన రైతులకు చివరకు మిగిలింది కన్నీటి కష్టాలే అని చెప్పవచ్చు. ఎడతెరపి లేని వర్షాలతో రైతన్నలు అడుగడుగున్న నలిగిపోతునే ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర రూ.2400లు కొనుగోలు కేంద్రాల ద్వారా కల్పిస్తామని హామీ ఇచ్చిన కూటమి పాలకుల మాటలు కనుచూపు మేర కనిపించడం లేదు. కనీసం రైతులకు కొనుగోలు కేంద్రాలు ఉంటే మార్కెట్‌యార్డులో పండించిన మొక్కజొన్న దాన్యం నిల్వ చేసుకునే అవకాశమైన ఉండేది. అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో అతివృష్టితో మొక్కజొన్న పంట చేతికి వచ్చిన కోత కొయలేని పరిస్థితి కర్షకుడికి మిగిలింది. మొక్కజోన్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలే తప్పా పంటలు వచ్చాయనే ఆలోచన లేకుండా కృష్ణాపురం, సంజీవనగర్‌తాండ పలు గ్రామాలలో మొక్కజోన్న దాన్యం రోడ్లపై, చెరువుకట్టలపై, పొలాల దగ్గర నిల్వఉంచుకోవడంతో రైతన్నలకు నష్టం వాటిలిందని తెలుస్తుంది. మొలకెత్తిన్న దాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని గ్రామీణ ప్రాంత రైతులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# మొక్కజొన్న రైతులను.. ఆదుకోవాలి

**కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే ప్రతిగింజను కొనుగోలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే గంగుల**



**రుద్రవరం, అక్టోబరు 26, ప్రభాతవార్తః** తుఫాన్ కారణంగా భారీగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకే (క్వింటాకు రూ.2,400) ప్రతి గింజను కొనుగోలు చేయాలని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రుద్రవరం మండలంలోని మత్తులూరుగ్రామ సమీపంలో భారీవర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాల వరా ్ల దెబ్బతో తీవ్రంగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణ ంగా మొక్కజొన్న ధాన్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నందని ఆయన తెలిపారు. మొక్కధాన్యంలో మొలకలు వచ్చి గింజలు రంగుమారి రైతులు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. కోనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కేంద్రం ప్రభుత్వం క్వింటాకు రూ.2400లు మద్దతు ధర ప్రకటించినప్పటికి ఇప్పటికి ఏ ఒక్కరు కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయలేదని మాజీ ఎమ్మెల్యే గంగుల అవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. తేమ మొలకలతో సంబంధం లేకుండా మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలా చేయపోతే రైతులు పూర్తిగా నష్టపోయి పరుగుమందులు తాగాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. గతంలో ప్రభుత్వం క్రాఫ్ ఇన్సురెన్సు చెల్లించి ఇలాంటి సమయంలో రైతులకు మద్దతు ధర ఇచ్చేదని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భీమా డబ్బులు రాకపోవడంతో పాటు మద్దతు ధర కూడ లేకపోతే రైతుకు ఏమిచేయాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. సొంత పొలాల రైతులు మాత్రమే కాక కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. రైతులకు ఇబ్బంది చేస్తే పోరాటం తప్పదన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిన తరువాత అధికారులు లేదా దళారులు తేమ ఉంది,మొలకలు ఎత్తాయి. ధాన్యం బాగలేదు అని రైతులను వేధిస్తే మేం రైతుల తరుపున రైతుల న్యాయం కోసం ధర్నాలు దీక్షలు చేయడానికి వెనకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, నల్లవాగుపల్లె ఉప సర్పంచ్ రామనాధరెడ్డి, పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్, మాదవగౌడ్, బద్రి నారాయణ, శూలం ప్రభాకర్ రైతులు తదితరలు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం.. చెత్తపై చిత్తశుద్ది ఏది..?

- **డంప్ యార్డును తలపిస్తున్న పాత బస్టాండులో చెత్త**
- **పాత బస్టాండును ఆక్రమించి చెత్త వేస్తున్న చిరు వ్యాపారులు**
- **తడి పొడి చెత్త సేకరణ మరిచిన పంచాయితీ కార్మీకులు**
- **గ్రామాలలో గాలికి వదిలేసిన పారిశుధ్యం పనులు**





**ఆలూరు,అక్టోబరు 26,ప్రభాతవార్త:** నియోజకవర్గం కేంద్రమైన ఆలూరులో పారిశుధ్యం పనులు పడకేశాయని.. పాత బస్టాండులో డంప్ యార్డును తలపించేలా కుప్పలు తెప్పలుగా ప్రయాణికులు నడిచేందుకు కూడా వీలు లేనంతగా చెత్త చెదారంతో నిండిపోయిన పంచాయితీ అధికారులు పట్టించుకోక పోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో నామ మాత్రంగా కొత్త బస్టాండు ఉన్న ప్రయాణికులు, వ్యాపారాలు అన్ని పాత బస్టాండులోనే జరుగుతాయి. చిరువ్యాపారులు, దుకాణాలదారులు, హోటళ్ళు నిర్వాహాకులు చెత్త చెదారాన్ని, హోటళ్ళలో మిగిలిపోయిన పదార్థాలను, కుళ్ళిన కూరగాయలు, చెడిపోయిన పళ్ళను అన్ని బస్టాండులోను మరియు మురికి కాలువలలో ఇష్టానుసారంగా పడవేయడం వలన ఆ ప్రాంతం అంత ధుర్గంధభరితంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు వేలాది మంది తిరిగే ప్రధాన రహాదారిలో పంచాయితీ అధికారులు కనీసం చెత్తకుండీని కూడా ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే పంచాయితీ కార్మీకులు తడి పొడి చెత్తను వేరు వేరుగా చేయకుండా నిర్లక్ష్యంగా రోజుల తరబడి నిల్వఉన్న చెత్త చెదారాన్ని ట్రాక్టర్లలో తీసుకెళ్ళి పాత బస్టాండులో కూతవేటు దూరంలో ఉన్న కుంటలో తగుల బెట్టడం వలన దాని పొగ గంటల తరబడి చుట్టుప్రక్కల వ్యాపించడంతో పాఠశాలల విద్యార్థులు, ప్రజలు, వాహానాల దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత బస్టాండుకు అత్యంత సమీపంలో ఒక వైపు ప్రభుత్వ అతిథి గృహం, సమీపంలో కోర్టు, పోలీసు స్టేషన్ కార్యాలయాలు ఉండడం ఇదే రహాదారిలో పాలకులు, ఉన్నతాధికారులు పర్యటిస్తుంటారని అయిన పంచాయితీ కార్యదర్శి కాని, పంచాయితీ కార్మీకులు గాని పారిశుధ్యం గురించి నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు భాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్న పట్టించుకునే నాధుడే లేడనే ఆరోపణలు వస్తున్నాయి. పట్టణంలో పారిశుధ్యం పనులు ఇలా ఉంటే గ్రామాలలో పారిశుధ్యం ఎలా ఉంటుందో ఊహాలకు అందని పరిస్థితి. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు, స్తానిక పర్యవేక్షణాధికారులు స్పంధించి వెంటనే పట్టణంలోని పారిశుధ్యం పనులపై దృష్టిసారించాలని, లేని పక్షంలో ప్రజలు రోగాలబారిన పడే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు తెలిపారు.

## రాగులపాడు వద్ద బయటపడ్డ యువకుడు శవం



**చిప్పగిరి, అక్టోబర్, 26, ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుంతకల్ మండలం, కసాపురం వద్ద గల్లంతైన చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామానికి చెందిన రాజు(26) అనే యువకుడు శవమై ఉరవకొండ మండలం, రాగులపాడు వద్ద హంద్రీ కాలువలో లభించింది. గుంతకల్ మండలం బుగ్గ సంగాల దేవాలయంలో పెళ్లికి వెళ్లిన రాజు కసాపురం వద్ద కాల్వ లో నీళ్ల తాగడానికి వెళ్లి జారీ పడ్డాడు. తోటి మిత్రులు రాజును రక్షించడానికి ప్రయత్నించగా కాలువలో మునిగిపోయాడు. రామదుర్గం గ్రామస్తులు శనివారం సాయంత్రం దాకా వెతికిన ఆచూకీ దొరకలేదు. రాగులపాడు వద్ద శవాన్ని చూసిన స్థానికులు... పోలీసులకు సమాచారం అందించారు. వారు శవాన్ని బయట చేసి బంధువులకు సమాచారం అందించారు. చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామానికి చెందిన రాజుది పేద కుటుంబం. తల్లిదండ్రులు పద్మావతి, ఏలీయాస్ వ్యవసాయ కూలీలు. వీరికి నలుగురు సంతానం. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లి చేశారు. ఇద్దరు హరి ప్రసాద్, రాజు మగసంతానం. రాజు తండ్రి ఏలియాస్ కూలి పనికి వెళ్లి చెట్టు కొమ్మను కోస్తూ చెట్టుపైనుండి కిందపడి మృతి చెందాడు. ఆ చేదు జ్ఞాపకాలు మరిచిపోక ముందే కాలువలో పడి మృతి చెందడం ఆ కుటుంబంలో విషాదం నింపింది. రాజు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని సర్పంచ్ రోహిణి, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి



**కర్నూలు అక్టోబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :** క్రీడాకారులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంచికంటి అవినాష్ శెట్టి అన్నారు.ఆదివారం గార్గేయపురం సిటీ ఫారెస్ట్ వద్ద ఉన్న నగర వనం చెరువులో రాష్ట్ర స్థాయి సీనియర్ స్త్రీ పురుషుల,అండర్ 23 బాల బాలికల విభాగంలో ఎంపిక పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా అవినాష్ శెట్టి మాట్లాడుతూ ఎంపిక పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 24 నుంచి 27 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ లో జరగబోయే 12 వ జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యోగా సంఘం కార్యదర్శి మునిస్వామి, డి ఎస్ ఏ వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.వివిధ జిల్లాల నుంచి 50 మంది క్రీడాకారులు హాజరయ్యారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి .**

**కర్నూలు అక్టోబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



# పసుపు పంటపై.. ఆకతాయిలు గడ్డి మందు పిచికారి

**: ఎండిపోయిన పసుపు పంట**

**: పచ్చని పైరు పై కక్ష సాధింపు ధోరణితో గడ్డి మందు పిచికారి**





**చాగలమర్రి: అక్టోబర్ 26 ప్రభాత వార్త :** చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో రైతులు పండించే పంటలు కోస్తా ఆంధ్రను తలపించే విధంగా ప్రతి పంట పండిస్తారు. అదే క్రమంలో గ్రామంలోని లక్ష్మారెడ్డి అనే రైతు తనకున్న 20 ఎకరాల పొలంలో అరటి, పసుపు, మినుము పంట సాగు చేయడం జరిగింది. పసుపు పంటపై గత రాత్రి ఆకతాయిల, లేక రైతుపై ఈర్ష్యా ద్వేష అసువులు పెంచుకున్న వ్యక్తియ గడ్డి మందు పిచికారి చేయడంతో ఏపుగా పెరిగిన పసుపు పంట పూర్తిగా ఎండిపోయింది. రైతు లక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల మేరకు, గ్రామ సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రక్కన ఆరు ఎకరాల పసుపు పంటలో మోటార్ చుట్టుప్రక్కల దర్గా పవర్, ఆక్సిగోల్డ్, ఎమర్జెన్సీ అనే గడ్డి మందులను చుట్టూ నాలుగు మీటర్ల వెడల్పుతో పిచికారి చేసి, డ్రిప్పు ట్యాంకర్ లో పై గడ్డి మందులను కల్పివేశారు. ఈ ట్యాంకర్ లో గడ్డి మందు కలపడంతో కరెంటు సరఫరా ఉన్నప్పుడు డ్రిప్పు పైపులతో మొత్తం పసుపు పంటల మొత్తం పిచికారి అయ్యేది. రైతు లక్ష్మిరెడ్డి అదృష్టంతో, లేక కరెంటు లేకపోవడం వలన మోటార్ ఆడకపోవడం అదృష్టంతో పొలమంతా పిచికారి కాలేదు. కరెంటు సరఫరా ఈ పొలం అంతా డ్రిప్పు తో సరఫరాయుంటే, పసుపుపంటంత ఎండిపోయేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకతాయిలా తనపై కాని ఎవరు చేశారో అర్థం కావడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రైతు మాట్లాడుతూ, పచ్చని పొలాలపై గడ్డి మందు, ఇతర మందులు కానీ పిచికారి చేయడం పిరికి పంద చర్యని ఇలాంటి దుర్మార్గుల చెడ్డ ఆలోచనలు మానుకొని పంటలు దిగుబడులు ఎక్కువ వచ్చేలాగా చేసుకోవాలని సూచించారు. ఇలాంటివి పునరావతం కాకుండా హేయమైన చర్యలన్నీ మానుకోవాలని ఆయన కోరారు. .